




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 11 సంచిక :122 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 6 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :122 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM *MON* 6 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


## ఇస్రో చరిత్రలో మరో మైలురాయి.. స్పేస్ రోబోటిక్ ఆర్మ్ టెస్టింగ్ సక్సెస్



పెన్ పవర్ డెస్క్:భారత అంతరిక్ష పరిశోధనలో మరో మైలురాయి. అంతరిక్షంలో సొంత స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు ప్రయత్నాలు చేస్తున్న ఇస్రో..ఆదిశగా సంచలన విజయం సాధించింది. అంతరిక్షంలో మొదటి రోబోటిక్ ఆర్మ్ ను విజయ వంతంగా పరీక్షించింది. రిలోకేటబుల్ రోబోటిక్ మ్యానిప్యులేటర్ టెక్నాలజీ డిమాన్ స్ట్రేటర్(RRM-TD) అని పిలువబడే ఈ రోబో టెస్టింగ్ ద్వారా అంతరిక్ష కేపబిలిటీలో ఇస్రో మరో ముందుగు వేసింది. ఈ టెక్నాలజీని ఇస్రో ఇంటీరియల్ సిస్టమ్స్ యూనిట్ (IISU) తిరువనంతపురం లో అభివృద్ధి చేశారు.

వివరాలు 2లో..



## కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనల కోసమే
# మోదీ విశాఖ వస్తున్నారు

- ఈ నెల 8న విశాఖలో ప్రధాని మోదీ పర్యటన
- పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న ప్రధాని
- ఎన్డీయే విజయం తర్వాత తొలిసారి ఏపీకి ప్రధాని
- మోదీకి ఘనంగా స్వాగతం పలుకుతామన్న నారా లోకేశ్

పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఏపీ మంత్రి నారా లోకేశ్ విశాఖలో సమీక్ష నిర్వహించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను లోకేశ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కీలక ప్రాజెక్టుల శంకుస్థాపనల కోసమే ప్రధాని విశాఖకు వస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ తన పర్యటనలో నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, రూ.70 వేల కోట్ల ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, విశాఖ-చెన్నై ఎకనామిక్ కారిడార్ లో కృష్ణపట్నం వద్ద కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన... రూ.3,900 కోట్లతో పూర్తయిన రహదారుల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేస్తారని లోకేశ్ వివరించారు. ముఖ్యమైనది, మనందరి కల విశాఖ రైల్వేజోన్ హెడ్ క్వార్టర్స్ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. గత ప్రభుత్వం కనీసం భూమి కూడా కేటాయించలేదని, దాంతో రైల్వే జోన్ ఆలస్యమైందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూమిని కేటాయించడంతో, రైల్వే జోన్ భవన నిర్మాణాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని లోకేశ్ వివరించారు. ఇదేకాకుండా, పలు రైల్వే అభివృద్ధి పనులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

వివరాలు 2లో..

### విశాఖలో ప్రధాని పర్యటన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన నారా లోకేశ్

- ఈ నెల 8న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీ
- విశాఖలో పర్యటన
- ఎన్నికల తర్వాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న ప్రధాని
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం
- విశాఖ కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించిన మంత్రి నారా లోకేశ్



## విజయవాడలో హైందవ శంఖారావం సభ... డిక్లరేషన్ ప్రకటించిన వీహెచ్ పీ



- వీహెచ్ పీ ఆధ్వర్యంలో కేసరపల్లి వద్ద భారీ ఎత్తున హిందూ సభ
- లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు
- హాజరైన చినజీయర్ స్వామి, గణపతి సచ్చిదానంద స్వామి తదితరులు

పెన్ పవర్ డెస్క్: హిందూ ధర్మ పరిరక్షణ, దేవాలయాల విశిష్టతను కాపాడడం, ముఖ్యంగా ఆలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించడం తదితర అంశాలే అజెండాగా నేడు విజయవాడ కేసరపల్లిలో హైందవ శంఖారావం సభ నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ (వీహెచ్ పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చారు. చిన్నజీయర్ స్వామి, గణపతి సచ్చిదానంద స్వామి తదితర ఆధ్యాత్మికవేత్తలు ఈ సభకు హాజరై కీలక ప్రసంగాలు చేశారు. కాగా, ఈ హైందవ శంఖారావం సభలో వీహెచ్ పీ కీలక డిక్లరేషన్ ను ప్రకటించింది. చినజీయర్ స్వామి హైందవ శంఖారావం డిక్లరేషన్ ను అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

**ఈ డిక్లరేషన్ లోని అంశాలు...**

ఆలయాలకు పూర్తి స్వయంప్రతిపత్తి ఇస్తూ చట్ట సవరణ చేయాలి

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు మావోయిస్టులు మృతి



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్ గఢ్ నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) హెడ్ కానిస్టేబుల్ సన్ను కారం మృతిచెందారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లా సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్ మాడ్ లోని అటవీప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగిన ఎన్ కౌంటర్ లో భద్రతా సిబ్బంది, మావోయిస్టు ఏరివేత ఆపరేషన్ లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఎదురు కాల్పులు జరిగాయి. శనివారం అర్థరాత్రి ఎదురు కాల్పులు ఆగిన తర్వాత ఘటనా స్థలంలో నలుగురు మావోయిస్టుల మృతదేహాలు, ఏకే 47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్

వివరాలు 2లో..

## బుద్దా వెంకన్న, బొండా ఉమలపై దాడి కేసు నిందితుడు తురకా కిశోర్ అరెస్ట్


- గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమలపై దాడి
- మాచర్లలో దాడికి పాల్పడిన తురకా కిశోర్
- కూటమి ప్రభుత్వం వచ్చాక అజ్ఞాతంలోకి వెళ్లిన కిశోర్
- తాజాగా హైదరాబాదులో అరెస్ట్



వివరాలు 2లో..

## అమెరికాపై పంజా విసరనున్న 'ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను'

- భారీ మంచు తుపాను ముంగిట అమెరికా
- వారం రోజుల పాటు తుపాను కొనసాగుతుందన్న వాతావరణ సంస్థలు
- దాదాపు 6 కోట్ల మందిపై ప్రభావం
- అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ



వివరాలు 2లో..

## సాగు చేయని భూములకు రైతుబంధు.. రూ. 21 వేల 283 కోట్లు వృథా




పెన్ పవర్ డెస్క్:గత BRS సర్కార్ సాగు చేయని భూ ములకు రైతుబంధు నగదు వేసింది. సాగు చేయని భూములకు రైతుబంధు ఇవ్వడంతో ప్రభుత్వానికి మరింత భారం పడింది. ఇందుకు సంబంధించిన లెక్కను ప్రభుత్వం విడుదల చేసింది. 2019-20లో 68.93 లక్షల ఎకరాలకు

వివరాలు 2లో..

## ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం

- రైతు భరోసా ఎగ్గొట్టారంటూ విపక్షాల విమర్శలు
- స్పందించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతు భరోసా మొత్తాన్ని కూడా రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామన్న పొన్నం
- కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రైతు భరోసా పథకానికి మంగళం పాడారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్న వేళ, మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రంలో రైతు భరోసా అందిస్తున్నామని ప్రకటించారు. అంతేకాకుండా, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతు భరోసా నగదును పెంచామని పొన్నం వివరించారు.

వివరాలు 2లో..

## సీఎంఆర్ కాలేజీ కేసులో మరో ఇద్దరు అరెస్ట్..




పెన్ పవర్ డెస్క్:సీఎంఆర్ కాలేజీ కేసులో మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు పోలీసులు. విద్యార్థునుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేయడమే కాకుండా హాస్టల్ బాత్ రూముల్లో తొంగిచూసినందుకు గాను బీహార్ కి చెందిన కిశోర్, గోవింద్ లను ఆదివారం ( జనవరి 5, 2025 ) అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ ఇద్దరితో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు పోలీసులు. కాలేజీ చైర్మన్ చామకూరు గోపాల్‌రెడ్డి,కాలేజీ డైరెక్టర్ జంగారెడ్డి, ప్రిన్సిపాల్ అనంతనారా యణ, వార్డెన్ ప్రీతిరెడ్డి, క్యాంపస్ వార్డెన్ ధనలక్ష్మిపై కేసు నమోదు చేశారు పోలీసులు. తమను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కిశోర్, గోవింద్ లపై ఫిర్యాదు చేసినప్పటికీ యాజమాన్యం పట్టించుకోలేదని విద్యార్థునులు ఆరోపిస్తున్నారు.సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరణ ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. బాత్ రూమ్‌లో

వివరాలు 2లో..

## సింగరేణిని రాజకీయాలకు వాడం.. బలమైన ఆర్థిక శక్తిగా మారుస్తాం



పెన్ పవర్ డెస్క్:సింగరేణిని బలమైన ఆర్థిక శక్తిగా మారుస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ప్రజాభవన్ లో రాజీవ్ అభయ హస్తం స్కీం లాంచ్ సందర్భంగా మాట్లాడారు భట్టి. సింగరేణి కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సింగరేణి కాలరీస్ తెలంగాణ రాష్ట్రానికి తలమానికం లాంటిదన్నారు. గత ప్రభుత్వం సింగరేణిని రాజకీయల కోసం వాడుకుందన్నారు. తమ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు భట్టి.

వివరాలు 2లో..

## డిప్యూటీ సీఎం కాన్వాయ్ కి ప్రమాదం.. అదుపు తప్పి పోలీస్ వాహనం బోల్తా..

పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరంగల్ పర్యటనలో ప్రమాదం చోటు చేసుకుంది.. కాన్వాయ్ లో ఉన్న పోలీస్ వాహనం అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఆదివారం ( జనవరి 5, 2025 ) జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా

వివరాలు 2లో..



## తెలంగాణలో మరో కొత్త పథకం.. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'.. ఏడాదికి రూ.12 వేలు..



పెన్ పవర్ డెస్క్: 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. రైతు భరోసాపై కూడా మరోమారు కీలక ప్రకటన చేశారు. ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసాను ప్రభుత్వం ఇస్తుందని స్పష్టం చేశారు. జనవరి 26 నుంచి రైతు భరోసాను పంపిణీ చేస్తామని పునరుద్ఘాటించారు.

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# కొక్కొరుకో.. కోట్లు

**బరులు సిద్ధమవుతున్నాయ్.. జబ్బ చరిచి కోళ్లు దూకే సమయం వచ్చేసిందోచ్**

సంక్రాంతి అంటే ఆంధ్రప్రదేశ్ లో కోడిపందేలు గుర్తుకు వస్తాయి. ఏపీలో సంక్రాంతి అంటే కోడి పందేలు లేకుండా జరగవు. అప్పుడే పందెం కోళ్లు రెడీ అయిపోయాయి. బరులు కూడా సిద్ధమవుతున్నాయి. గ్రామ స్థాయిలో ఉన్న నేతల నుంచి ఎమ్మెల్యేల వరకూ సొంత బరులను ఏర్పాటు చేసుకుని కోడిపందేలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. సంక్రాంతి అంటేనే ఆంధ్రప్రదేశ్ లో పెద్ద పండగ. మూడు రోజుల పాటు జరిగే ఈ పండగలో అనేక విశిష్టతలున్నప్పటికీ సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. పందె కోళ్లు కాలు దువ్వుతుంటే మీసం మీద మెలేసిన చేయి దించకుండా ఎన్నికల్లో గెలిచినట్లే ఫీలవుతారు చాలా మంది. కోడి పందేలు లేకుండా పండగ లేదు. పండగ అంటేనే కోడి పందేలు అనే రకంగా మారింది.

**ఉభయ గోదావరి జిల్లాలు...**

కోడిపందేలకు ఉభయ గోదావరి జిల్లాల ప్రసిద్ధి. ప్రత్యేకంగా ఇందుకోసం బరులను తయారు చేస్తారు. ఎలా ఉంటాయంటే.. ఖరీదైన కార్లు.. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ ఈ కోడిపందేలకు హాజరవుతారు. కేవలం ఏపీ నుంచి మాత్రమే కాదు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో ఉన్న వారితో పాటు విదేశాల్లో ఉన్న తెలుగు వాళు సయితం కోడిపందేలు చూసేందుకు తరలి వస్తారు. కోడిపందేలు చూడకపోతే పండగ సక్రమంగా జరగనట్టేనని భావిస్తారు. అందుకే సంక్రాంతి పండగ వేళ జరుగుతున్న కోడి పందేల కోసం వేల సంఖ్యలో జనం ఎదురు చూస్తుంటారు. కోడి పందేల కోసం ఏడాదంతా కోడి పుంజులను బరిలోకి దింపేందుకు సన్నద్ధం చేస్తుంటారు. వాటికి బలిష్టమైన ఆహారం ఇవ్వడంతో పాటు వివిధ రకాల ఎక్సర్‌సైజులు కూడా చేయిస్తారు. స్విమ్మింగ్ కూడా చేయిస్తారు. పందెం కోళ్లను సిద్ధం చేయడానికి ప్రత్యేకంగా కొందరిని నియమించుకుంటారు. వేల రూపాయలు జీతాలిచ్చి వీరిని అందుకోసమే వినియోగిస్తారు.

**హోటల్ రూములన్నీ అడ్వాన్స్...**

ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలలో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. కేవలం డబ్బులే కాదు... గెలిచి వచ్చిన కోడిని ఊరేగింపుగా తీసుకెళ్లి తన ఇంట్లో మనిషిగా చూసుకుంటారు. అలాంటి కోడిపందేల కోసం ఇప్పుడే అంతా సిద్ధమయింది. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తారు. అధికార పార్టీ నేతలు బరులను ఏర్పాటు చేయడంలో ముందుంటారు. పార్టీకి చెందిన అభిమానులు, కార్యకర్తలు ఆ బరుల వద్దకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే ఈ పందేలను చూసేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి మంత్రులు కూడా తరలి వస్తుంటారు. కోనసీమ కూడా కోడిపందేలకు ప్రసిద్ధి. ముందుగానే భీమవరం, నరసాపురం, రాజమండ్రి ప్రాంతాల్లో హోటల్ రూమ్ లుకూడా ముందుగానే బుక్ చేసుకుని సంక్రాంతికి వెళ్లేందుకు ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకుంటున్నారు అనేక మంది. ఫ్లైట్ టిక్కెట్ లు కూడా ముందుగానే బుక్ అవుతున్నాయి.

**సోషల్ మీడియాలో...**

ఎక్కడ ఏ బరి ఉంది? అక్కడ ఏ సౌకర్యాలున్నాయన్న దానిపై సోషల్ మీడియాలో ఇప్పటికే ప్రచారం మొదలయింది. ఫుడ్ దగ్గర నుంచి అన్ని రకాలుగా వినోదాలను బరుల దగ్గర సిద్ధం చేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండగకు ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లే వారికి సులువుగా సమాచారం లభిస్తుంది. ఇప్పటికే భీమవరం, ఏలూరు వంటి నగరాల్లో ప్రధాన లాడ్జీలన్నీ ముందుగానే బుక్ అయిపోయాయి. పందెంరాయుళ్లు సంక్రాంతి మూడు రోజులు కోడిపందేలు చూస్తూ కాలక్షపం చేస్తుంటారు. పందేలు కాస్తుంటారు. కొందరు అక్కడ దొరికే పసందైన ఫుడ్ ను తింటారు. మద్యంకూడా అక్కడే అందుబాటులో ఉండటంతో ఇక ముక్కతో పాటు మందు కూడా సేవించి ఫుల్లు ఎంజాయ్ చేస్తారు. పోలీసులు ఎప్పటిలాగానే ఈసారి కూడా కోడిపందేలపై ఆంక్షలున్నాయని చెబుతున్నా బరులు మాత్రం సిద్ధమవుతున్నాయి. ఇక వాటిని చూసి రావడమే మిగిలింది.

# ఇస్రో చరిత్రలో మరో మైలురాయి.. స్పేస్ రోబోటిక్ ఆర్మ్ టెస్టింగ్ సక్సెస్

- మొదటి పేజీ తరువాయి

ఈ అధునాతన వ్యవస్థలను కొన్ని దేశాలు మాత్రమే కలిగి ఉన్నాయి.వ్యోమనౌక కక్ష్యలో ఉన్నప్పుడు క్లిష్టమైన పనులను నిర్వహించడానికి ఇలాంటి రోబోటిక్ చేతులు చాలా కీలకం.వస్తువులను పట్టుకోవడం, వాటిని మార్చడం, నిర్వహణ పనులు చేయడం వంటి పనులలో రోబోటిక్ ఆర్మ్ సహాయం చేస్తుంది.%xా=ా% అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే..దీంతో సహ భవిష్యత్ ఉపయోగం కోసం రోబోటిక్ ఆర్మ్ సమర్థత ,ఖచ్చితత్వం కోసం పరీక్షించడం ద్వారా సిద్ధం చేయబడింది.

ఇటీవల %ాజూఖణవశ% కోసం ప్రయోగించిన పోలార్ సింక్రోనస్ లాంచ్ వెహికల్ (%ూూాం%) రాకెట్ ద్వారా %==వీ-ఁణ% ను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. దీనిలో కెమెరా, సెన్సార్స్, కస్టమ్ డిజైన్డ్ సాఫ్ట్ వేర్ ఉన్నాయి. వీటి ద్వారా దాని కార్యకలాపాల పర్యవేక్షణ, నిర్వహణ చేస్తుంది. వేగంగా కదిలే అంతరిక్ష వస్తువులను పట్టుకోవడం, అంతరిక్ష నౌకకు తరలించడానికి ఇటువంటి వ్యవస్థలు చాలా ముఖ్యమైనవి.

రోబోటిక్ ఆర్మ్ పరీక్ష.. చిన్న చిన్న లక్ష్యాలను సాధించింది. అంతరిక్షంలో వస్తువులను పట్టుకునే ప్రయత్నాలను చేస్తుంది. ఇది పూర్తి స్థాయిలో విజయవంతమైతే రాబోయే లాంచ్‌ల సమయంలో మరిన్ని ట్రయల్స్ నిర్వహించబడతాయి. రాబోయే రోజుల్లో ఈ టెక్నాలజీ అంతరిక్ష నౌకకు ఇంధనం నింపడం వంటి కీలకమైన పనులు చేయొచ్చని భావిస్తున్నారు.

## కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనల కోసమే మోదీ విశాఖ వస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో ఎన్డీఏ విజయం తర్వాత తొలిసారిగా విశాఖ వస్తున్న ప్రధానికి ఘనస్వాగతం పలుకుతామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గాడితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కట్టుబడి ఉన్నామని... గత వైసీపీ ప్రభుత్వం ఒక ఫేక్ ప్రభుత్వం అని విమర్శించారు. గత సర్కారు ఉత్తరాంధ్ర యువతకు ఎలాంటి ఉపాధి చూపించలేదని అన్నారు. అభివృద్ధి చేయకుండా ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు.

ప్రముఖ ఐటీ కంపెనీ టీసీఎస్ ను విశాఖకు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇక్కడి ఎయిర్ పోర్టుకు భూసేకరణ చేసిన ఘనత కూడా ఎన్డీయే కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను ఏంచేయాలో తెలియని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. ఒక్క వ్యక్తి కోసం రూ.1000 కోట్లు వృథా చేశారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న కంపెనీలన్నింటినీ తరిమేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక గూగుల్, టీసీఎస్ వంటి కంపెనీలు ఏపీకి వస్తున్నాయని వివరించారు. వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం ఎలాంటి జీవో ఇవ్వలేదని లోకేశ్ స్పష్టం చేశారు. ఎన్నికల వేళ 80 శాతం మంది వాలంటీర్లతో జగన్ రాజీనామా చేయించారని వెల్లడించారు.

## విజయవాడలో హైందవ శంఖారావం సభ... డిక్లరేషన్ ప్రకటించిన వీహెచ్ పీ

- మొదటి పేజీ తరువాయి

హిందూ దేవాలయాల ఆస్తులు, వ్యవస్థలపై దాడులు అరికట్టాలి
చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
వినాయకచవితి, దసరా వంటి ముఖ్య పండుగల సమయంలో ఆంక్షలు విధించడం తగదు
దేవాలయాల్లో పూజలు, ప్రసాదాలు, కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో చేయాలి
హిందూ దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలి
హిందూ ధర్మం పాటించే వారినే ట్రస్టు బోర్డుల్లో సభ్యులుగా నియమించాలి
ట్రస్టు బోర్డుల్లో రాజకీయేతర ధార్మిక వ్యక్తులకు స్థానం కల్పించాలి
హిందూ దేవాలయాలకు సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలి
ఇప్పటికే అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుని ఆయా ఆలయాలకు అప్పగించాలి
దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ధార్మిక కార్యక్రమాలకే వినియోగించాలి
దేవస్థానాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మళ్లించకూడదు

## తెలంగాణలో మరో కొత్త పథకం.. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'.. ఏడాదికి రూ.12 వేలు..

- మొదటి పేజీ తరువాయి

ఎవరు అడ్డు పడినా.. ఎన్ని కుట్రలు చేసినా రైతు భరోసాను ఇచ్చి తీరుతామని నొక్కి వక్కాణించారు.

బీఆర్ఎస్ గత 10 ఏండ్లలో ప్రజలను మోసం చేసిందని, ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ 7 లక్షల అప్పు చేసి కూడా రుణమాఫీ చెయ్యలేక చేతులు ఎత్తేసిందని, ఇచ్చిన హామీలను నిబద్ధతతో కచ్చితంగా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. 2లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ కాకపోతే తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

హరీష్ రావు, కేటీఆర్ కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని భట్టి మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావుల మాటలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 56 వేల మందికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రోత్సాహిస్తుందని భట్టి గుర్తుచేశారు.

సోషల్ మీడియాలో, వాళ్ళ పత్రికలో %దీ=ా% విషప్రచారం చేస్తుందని, ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి మరోమారు స్పష్టం చేశారు. రైతుల పక్షానే కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని, ఇచ్చిన మాటలను నిలబెడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు తలెత్తుకునేలా ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్ళాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## అమెరికాపై పంజా విసరనున్న 'ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను'

- మొదటి పేజీ తరువాయి

అమెరికాపై భారీ మంచు తుపాను పంజా విసరనుందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. ఇది ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను అని, దీని ప్రభావం 15 రాష్ట్రాలపై ఉంటుందని భావిస్తున్నారు. దాదాపు 6 కోట్ల మంది ప్రజలు ఈ ప్రమాదకర మంచు తుపాను బారినపడే అవకాశాలున్నట్టు అంచనా. దీని తీవ్రత వారం రోజుల పాటు ఉండొచ్చని ప్రైవేటు వాతావరణ సంస్థ ఆక్యువెదర్ వెల్లడించింది. 2011 తర్వాత అమెరికాలో ఇంతటి శీతల వాతావరణం ఏర్పడడం మళ్లీ ఇదే ప్రథమం అని పేర్కొంది. వాతావరణ సంస్థల హెచ్చరికలతో అమెరికాలోని పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కాన్సాస్, ఆర్కాన్సాస్, కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మిసిసిపి, ఫ్లోరిడా, ఫిలడెల్ఫియా మేరీల్యాండ్, వాషింగ్టన్, బాల్టిమోర్ ప్రభుత్వాలు కూడా మంచు తుపానుపై అప్రమత్తత ప్రకటించాయి.

25 సెంటిమీటర్ల మేర మంచు కురిసే అవకాశం ఉండడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాతావరణ సంస్థలు తెలిపాయి. భారీ స్థాయిలో మంచు, వర్షం, అత్యంత కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోతాయని వివరించాయి.

ఈ మంచు తుపాను మధ్య అమెరికాలో మొదలవుతుందని, తూర్పు దిశగా పయనిస్తుందని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ (ఎన్ డబ్ల్యూఎస్) వెల్లడించింది. మిస్సోరీ నుంచి సెంట్రల్ అట్లాంటిక్ వరకు విస్తరించి అత్యంత తీవ్ర మంచు తుపానుగా మారుతుందని పేర్కొంది.

## సాగు చేయని భూములకు రైతుబంధు.. రూ. 21 వేల 283 కోట్లు వృథా

- మొదటి పేజీ తరువాయి

రైతుబంధు ఇచ్చింది. ఇందుకోసం 3 వేల 446.04 కోట్లు చెల్లించింది. అలాగే 2020-21లో 88.80 లక్షల ఎకరాలకు 4 వేల 425.29 కోట్ల రైతుబంధు నిధులు ఖాతాల్లో జమ చేసింది. ఇక 2021-2022 సంవత్సరానికి 82.61 లక్షల ఎకరాలకు 4 వేల 130.69 కోట్లు రిలీజ్ చేసింది. 2022-23 ఏడాదికి గానూ 88.12 లక్షల ఎకరాల సాగు చేయని భూమికి 4 వేల 406.02 కోట్ల రైతుబంధు చెల్లించింది.

ఇక 2023-24లో అత్యధికంగా 97.51 లక్షల ఎకరాలకు 4 వేల 875.62 కోట్లు రైతుబంధు ఇచ్చింది. మొత్తం ఆరేళ్లలో 21 వేల 283.66 కోట్ల ప్రభుత్వ ధనాన్ని వృథా చేసింది %దీ=ా%. సాగు చేయని ఈ భూముల్లో ఎక్కువగా గుట్టలు, పుట్టలు, పాడుబడిన భూములు ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఇక, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరుగుతోందని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని మంత్రి పొన్నం చెప్పారు.

## బుద్దా వెంకన్న, బొండా ఉమలపై దాడి కేసు నిందితుడు తురకా కిశోర్ అరెస్ట్

**పెన్ పవర్ డెస్క్:**గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమలపై మాచర్లలో దాడి చేసిన వైసీపీ నేత తురకా కిశోర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. తురకా కిశోర్... వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ప్రధాన అనుచరుడనే పేరుంది! గతంలో వైసీపీ ప్రభుత్వం అండ చూసుకుని కిశోర్ అనేక దౌర్జన్యాలకు, అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక అరెస్ట్ భయంతో తురకా కిశోర్ అజ్ఞాతంలోకి వెళ్లాడు. అయితే, అతడి కోసం గాలిస్తున్న పల్నాడు పోలీసులు తాజాగా హైదరాబాదులో అరెస్ట్ చేశారు. ఈ దాడి కేసులో గత ప్రభుత్వ హయాంలోనే తురక కిశోర్ ను అరెస్ట్ చేసినప్పటికీ, ఒక్కరోజు వ్యవధిలోనే అతడికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు మావోయిస్టులు మృతి

- మొదటి పేజీ తరువాయి

రైఫిల్ (SLR) సహా ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.గతేడాది కేంద్ర హోమంత్రి అమిత్ షా మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.మార్చి 2026 నాటికి మావోయిస్టులేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగా ఛత్తీస్ గఢ్ అడవుల్లో ఆపరేషన్ కొనసాగుతోంది. 2024లో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్ లో 200 మంది మావోయిస్టులు హతమయ్యారు.

## సీఎంఆర్ కాలేజీ కేసులో మరో ఇద్దరు అరెస్ట్..

- మొదటి పేజీ తరువాయి

ఫోన్ పెట్టి తమ ప్రైవేట్ వీడియోలు రికార్డ్ చేశారంటూ విద్యార్థినులు రోడ్డెక్కడంతో ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు.

ఈ కేసు విచారణలో పోలీసులు దర్యాప్తు స్పీడప్ చేసిన పోలీసులు బుధవారం (జనవరి 1, 2025) కుకింగ్ డిపార్ట్మెంట్‌లోని ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..గురువారం (జనవరి 2,2025 ) మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

## డిప్యూటీ సీఎం కాన్వాయ్ కి ప్రమాదం.. అదుపు తప్పి పోలీస్ వాహనం బోల్తా..

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. జనగామ లోని పెంబర్తి కళాతోరణం వద్ద చోటు చేసుకుంది ప్రమాదం.ఈ ఘటనలో జనగామ ఎస్ఐ చెన్నకేశవులు, డ్రైవర్లకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రమాదంలో ప్రాణాపాయం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు. ఇదిలా ఉండగా.. భట్టి వరంగల్ పర్యటన నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది.. భట్టిని కలిసి రైతు భరోసా అమలుపై వినతి పత్రం ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేయటంతో..ఆయనను ఆఫీసులో ఉంచి తాళం వేశారు పోలీసులు.

## సింగరేణిని రాజకీయాలకు వాడం.. బలమైన ఆర్థిక శక్తిగా మారుస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఇతర రాష్ట్రాలలో కూడా విస్తరించి సింగరేణిని బలమైన శక్తిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.కోటి రూపాయల పరిహారం కేవలం తెలంగాణలోనే ఉందన్నారు భట్టి. బ్యాంకర్లతో మాట్లాడి దీనిని రూ. కోటి 25 వేలకు పెంచే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కోల్ బెల్ట్ లో ఉన్న నియోజకర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు భట్టి. కోల్ తవ్వకాల వలన ఖాళీగా ఉన్న ప్రాంతాలను గ్రీన్ ఎనర్జీ కోసం వినియోగిస్తామన్నారు భట్టి.

సివిల్స్ ప్రిలిమ్స్ కు ఎంపికై రాష్ట్రానికి పేరు తెచ్చే నిరుద్యోగ యువతీ యువకులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. 40 మంది ప్రిలిమ్స్ రాసి మెయిన్స్ కు ఎంపికైన వారికి గతంలోనే లక్ష చెక్కు అందేజేశాం... మళ్లీ మెయిన్స్ రాసి ఇంటర్వ్యూలకు ఎంపికైన 20 మందికి కూడా లక్ష రూపాయల సాయం చేస్తున్నామన్నారు. ఇంటర్వ్యూ సమయంలో 20 మందికి ఢిల్లీలో వసతి కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. యూపీఎస్సీలో తెలంగాణ యువత రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తామన్నారు.

# వెలగా వెంకటకృష్ణారావు ను అభినందించిన మంత్రి నారా లోకేష్....

**నాతవరం పెన్ పవర్ (జనవరి 05):** నాతవరం మండలంలో సుమారు వెయ్యి మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్న పారిశ్రామికవేత్త,టిడిపి యువనేత వెలగా వెంకటకృష్ణారావు లక్ష రూపాయలు విరాళంతో టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నందుకు ఆదివారం విశాఖపట్నం విచ్చేసిన మంత్రి నారా లోకేష్ ను కలిసిన వెంకటకృష్ణరావును లోకేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ వారితో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి,పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు,యువ నాయకులు నారా లోకేష్ ను కలిసినందుకు తనకెంతో సంతోషం కలిగిందని కృష్ణారావు అన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మానవతా. రాంబాబు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 5.** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మానవత సమస్త సభ్యులు ఉన్నారని ఆ సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. మండలంలోని కోమటికుంట గ్రామానికి చెందిన పెనుబోయిన బాల గంగరాజు అనే ప్రమాదానికి గురి కావడంతో కాలు తీసివేశారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. విషయం తెలుసుకున్న మానవతా సభ్యులు బాధితులు వద్దకు వెళ్లి 7వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సత్య కృష్ణారెడ్డి కోశాధికారి గేడా జోగేంద్ర ప్రసాద్, సభ్యులు కుక్కల కీర్తి కుమార్, మెకానిక్ శేఖర్, కొయ్య నాగరాజు తదితరులు ఉన్నారు.

# సాలూరు నియోజకవర్గంలో 100 రోజుల్లో 100 రోడ్లు ప్రారంభం



**6వ తేదీన ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు**

**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జనవరి 5 :** సాలూరు నియోజకవర్గంలోని మక్కువ, సాలూరు, పాచిపెంట, మెంటాడ మండలాల్లోని 100 సీసీ రోడ్లను ఈ నెల 6 మరియు 7వ తేదీల్లో ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే సిసి, బిటి రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆమె చెప్పారు. సాలూరు నియోజక వర్గంలో ఆగస్టులో గ్రామసభలు, అక్టోబరులో పల్లె పండగలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, అందరి ఆమోదంతో ప్రతిపాదించుకున్న రోడ్లును 100 రోజుల్లోనే 100 సిసి రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. ఈ వంద రోడ్ల నిర్మాణానికి అవసరమయ్యే నిధులు మంజూరుచేసిన రాష్ట్రముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన గ్రామాల్లోని ప్రజలకు అన్ని వసతులు సమకూర్చడంతో పాటు రోడ్లు నిర్మించడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శంకుస్థాపనలు చేసిన అనతి కాలంలోనే ప్రారంభోత్సవాలు చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని చెప్పారు. గిరి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా విద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, రోడ్లు అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ ఆరు నెలల్లో అభివృద్ధి, సంక్షేమం అనేది ఎంతో చక్కగా జరుగుతుందని తెలిపారు. గత ఐదేళ్లుగా సరైన రహదారి కూడా లేకపోవడం, గుంతల రహదారులతో చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం, ముఖ్యంగా పల్లెల్లో వెలుగులు నింపడానికి, పల్లెల్లో రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారని ఆమె గుర్తుచేశారు. ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి గుంతల రోడ్లను పూడ్చే ప్రక్రియ వేగవంతం చేయడమే కాకుండా రహదారి సౌకర్యం లేని గ్రామాల్లో రహదారులు నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. జనవరి 6వ తేదీన ఉ.10 గం.లకు మక్కువ మండలం, కాశీపట్నంలో ( పలు గ్రామాల్లోని 35 సి సి రోడ్లు ), మ.2 గం.లకు సాలూరు మండలం, తోణాంలో ( పలు గ్రామాల్లోని 18 సిసి రోడ్లు ), 7వ తేదీన ఉ.10 గం.లకు పాచిపెంట, మంచాడవలసలో ( పలు గ్రామాల్లోని 27 సిసి రోడ్లు ),మ.2 గం. లకు మెంటాడ, పెదమేడపల్లిలో ( పలు గ్రామాల్లోని 22 సిసి రోడ్లు ) ప్రారంభించుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# అక్రమార్కుల గుండెల్లో పెన్షన్ టెన్షన్...

- మంచానికి పరిమితమై నెలకు 15 వేలు తీసుకుంటున్న 24 వేలమంది ఇండ్లకు, వికలాంగులమని నెలకు 6 వేలు పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు నేరుగా వెళ్ళ నున్న అధికారులు...
- నేటి నుంచి తనిఖీ లు చేయ నున్న ప్రభుత్వ అధికారులు..
- ఈ ప్రభుత్వ చర్యలతో అడ్డ దారిలో ధృవ పత్రాలు పొందిన వారి గుండెల్లో గుబులు..




**కురుపాం ,పెన్ పవర్, జనవరి - 5:**అక్రమార్కుల గుండెల్లో పెన్షన్ టెన్సన్ గుబులు మొదలైంది...రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారుల్లో పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో సోమవారం నుంచి మంచానికే పరిమితమై నెలకు 15 వేలు తీసుకుంటున్న 24 వేల మంది ఇంటికి, అలాగే వికలాగత్వ ధృవ పత్రాలు తో నెలకు 6 వేలు తీసుకుంటున్న 24 వేలమంది లబ్ధి దారుల ను నేరుగా అధికారులు పరిశీలించనున్నారు. కురుపాం నియోజక వర్గం లో ఐదు మండలాల్లో కూడా గత ప్రభుత్వం ఆధ్వర్యంలో చాలా వరకు అడ్డదారిన ధృవ పత్రాలు పొంది పెనసెన్స్ ప్రతినెలా అన్యాయంగా పొందినట్లు తెలుస్తోంది. ఇటువంటి వ్యక్తులు నియోజక వర్గంలో ఐదు మండలాల్లో కూడా వందల సంఖ్యలో ఉన్నట్లు సమాచారం. భర్త ఉండి కూడా లేనట్లు, ఒంటరి అనే ధృవ పత్రం చూపి కొంత మంది, మంచానికే పరిమితమై నట్లు మరికొంత మంది, అన్ని అవయువాలు భాగుండి కూడా ఎదో లోపం ఉన్నట్లు తమ పలుకు బడి తో, లంచాలు ఇచ్చి ధృవ పత్రాలు పొంది ప్రభుత్వ పెన్సెన్స్ పొందుతున్నారు. ఇటువంటి అక్రమార్కుల వలన నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని ప్రజలే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నేటి నుంచి చేపట్ట నున్న తనిఖీల్లో వేల సంఖ్య లో దొడ్డు దారిన పెన్షన్ పొందుతున్న వారి గుట్టు భయట పడుతుందని తెలుస్తోంది..ఒక్క కురుపాం నియోజకవర్గ పరిధిలోనే వందల సంఖ్యలో అక్రమార్కుల జాబితా తో పాటు వారికి సహకరించిన అధికారుల పేర్లు కూడా బట్ట భయలు ఐయ్యే అవకాశం ఉందని చెప్పుకుంటున్నారు. ఈ ప్రభుత్వ తనిఖీ లు ఎలా జరుగు తాయో చూడాలి మరి...

# మంత్రి లోకేష్ కి ఘన స్వాగతం పలికిన టిడిపి నేతలు





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 05** :నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆదివారం ఉదయం నగరానికి విమానంలో వచ్చిన రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మాత్యులు నా రా లోకేష్ కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది . రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , శాసనస భ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు , పంచకర్ల రమేష్ బాబు వి ఎమ్ ఆర్డి ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు టిడిపి నేతలు సీతం రాజు సుధాకర్ కోరాడ రాజబాబు లోడ గల కృష్ణ , దాడి రత్నాకర్ , కొట్ని బాలాజీ , త మ్మిన విజయకుమార్ , బత్తుల తాతబ్బాయి , బుద్దా నాగ జగదీశ్వరరావు , రాష్ట్ర భవనాలు రోడ్లు చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ,విల్లూరి చక్రవర్తి, కోట నరేష్ తదితర నాయకులు కార్య కర్తలు స్వాగతం పలికారు.
విమానాశ్రయం నుండి నేరుగా విశాఖ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. .

# చట్టం ముందు అందరూ సమానమే

- తప్పు చేస్తే వదిలిపెట్టేది లేదు
- జైల్ లో ఫోన్లు వినియోగం
- ఖైదీలకు గంజాయి సరఫరా
- జైలు వార్డెన్ యూనిఫాంలో ఉండి ఆందోళన చేయడం సరికాదు
- విశాఖ సెంట్రల్ జైలుకు పరిశీలించిన:హోం మంత్రి వంగలపూడి అనిత







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 5:** విశాఖ సెంట్రల్ జైలు వివాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. జైలులో ఖైదీల వద్ద సెల్ ఫోన్లు, గంజాయిని అధికారులు గుర్తించారు. దీంతో జైలు సిబ్బంది పై అనుమానాలు వ్యక్త మయ్యాయి. ఈ మేరకు జైలులో కఠిన నిబంధనలు అమలు చేశారు. జైలులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతనే లోపలికి అనుమతిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి జైలు ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. కొందరు జైలు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేశారు. అయితే ఈ ఘటనతో విశాఖ జైలులో స్వయంగా తనిఖీలు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత నిర్ణయించు కున్నారు. ఈ మేరకు ఆదివారం జైలులో తనిఖీలు నిర్వహించారు. ఇటీవల జైల్లో జరుగుతున్న పరి ణామాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో సెల్ఫోన్లు బయటపడటంపై విచారణ సాగుతోందన్నారు. ఫోన్లు ఎవరు వినియోగిస్తున్నారో త్వరలో తేల్చుతున్నామన్నారు. జైలులో గంజాయి మొక్క కనిపించిందని చెప్పారు. ఖైదీలకు గంజాయి సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. తనిఖీల్లో కొన్ని విషయాలు తెలిశాయని చెప్పారు. సిబ్బందిని తనిఖీలు చేసిన బ్యారెక్స్ కూడా చూశానని చెప్పారు. తప్పు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరిని వదిలిపెట్టామన్నారు. సిబ్బందికి చెడ్డపేరు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మేము అధికారంలోకి వచ్చాక ప్రతిదీ గమనిస్తున్నాం,అనేక కేసుల్లో నిందితులు జైలు శిక్ష అనుభవిస్తున్నారు, సెల్ ఫోన్లు దొరకడం వాటిపై ఆరా కూడా తీస్తున్నామన్నారు. కొంతమంది రౌడీ షీటర్లు ఉన్నారు, బయటకు వెళ్లి వచ్చేటపుడు గంజాయి తీసుకొస్తున్నారు, సెంట్రల్ జైల్లో గంజాయి మొక్క కూడా కనిపించింది.

1,075 మంది గంజాయి కేసులలో నిందితులు ఉన్నారని తెలిపారు. 'జైలు వార్డర్లు యూనిఫామ్లో ఉండి ఆందోళన చేయడం సరైంది కాదు, లోపల సవ్యంగానే తనిఖీలు చేపట్టామన్నారు. రూల్ ప్రకారమే బదిలీలు జరిగాయి, సిబ్బంది కొరత కూడా ఉందన్నారు. దొరికిన సెల్ ఫోన్లు ఎవరివి అనే దానిపై ఎంక్వయిరీ కొనసాగుతుంది' అని హోంమంత్రి చెప్పారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తే.. నా పిల్లలను కూడా పక్కన పెడతా!
పీఏ అవినీతి ఆరోపణలపై స్పందించిన హోంమంత్రి..
నా ప్రయివేట్ పీఏపై ఆరోపణలు వచ్చాయి. అందుకే నా అంతటా నేనే తొలగించాను. చాలాసార్లు అలెర్ట్ చేశాను, పద్ధతి మార్చుకోలేదు. అందుకే తానే స్వయంగా తొలగించానని చెప్పారు. టీడీపీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారంటే నా పిల్లలను కూడా పక్కన పెడతాను' అని హోంమంత్రి పేర్కొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్ ,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ..





**గుమ్మలక్ష్మీపురం జనవరి 05 పెన్ పవర్ ,** పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, బాలేసు పంచాయతీ గాంద్ర గ్రామానికి 72 మీటర్ల సీసీ రోడ్డు 3 లక్షల ఉపాధి హామీ నిధులు నిధులతో, బాలేసు బీటి రోడ్డు నుండి, గాంద్ర గ్రామానికి పనులు ఆదివారం నుండి ప్రారంభించటం జరిగింది.

గత కొన్ని సంవత్సరాల నుండి ఈ గ్రామానికి రహదారి సౌకర్యం లేక గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురయ్యారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామస్తులు, ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ని కలవటం జరిగినది, ఆమె స్పందించి 3 లక్షలు ఎన్.ఆర్.ఈజీ.ఎస్ నిధులతో 72 మీటర్లు సీసీ రోడ్డు పనులకు మంజూరు చెయ్యటం జరిగింది.

ఈ సందర్బంగా గాంద్ర గ్రామస్థులు కూటమి ప్రభుత్వాన్ని మరియు మేడం గారికి ఇచ్చిన మాట తప్పకుండ రోడ్డు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నారు, ఈ కార్యక్రమంలో టీ.ఏ నగేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ప్రవీణ్, ఎక్స్ ఎంపీపీ లక్ష్మణరావు, తెలుగు దేశం పార్టీ బాలేసు పంచాయితీ బూత్ ఇంచార్జ్, మండంగి. పురుషోత్తం, మండంగి. శంకరరావు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కంది కొత్తలలో జరిగిన అపశృతిలో మరణించిన రమేష్ కుటుంబానికి అండగా- శ్రీమంతుడు



**గుమ్మలక్ష్మీపురం జనవరి 05 పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో తేది 29/12/24 లో జరిగిన కందికొత్తల ఉత్సవాల్లో అపశృతిలో ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో ప్రాణం కోల్పోయిన రమేష్ కుటుంబానికి గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాదులో స్థిరపడిన బుడంకాయల శ్రీనివాసరావు గారి తరపున ఆదివారం బొత్తాడ గౌరీ శంకరరావు ద్వారా రూ. 10,000 ఆర్థిక సహాయం చెముడుగూడ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబానికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తుంబలి.వినోద్, మద్ది దొరబాబు, స్వాతి రెడీమేడ్ కొనిశ సూర్యం, గ్రామ సేవాదళ్ బి ఎల్., డిజిటల్ అసిస్టెంట్ జి సందీప్, సదానంద్ తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఇలాంటి సంఘటనల్లో గుమ్మలక్ష్మీపురం గ్రామంలో కుటుంబాలకు సహాయం అందించడం ద్వారా బుడంకాయల శ్రీనివాసరావు గారు (శ్రీమంతుడు), హెల్పింగ్ హాండ్స్ తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తోంది.

# ప్రభుత్వంపోలీసులకు స్వేచ్ఛనిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గుతుంది





● బీసీవై జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్

**నర్సీపట్నం, పెన్ పవర్ ( జనవరి 04) :** రాష్ట్రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానంలో మార్పు రావాలని ప్రభుత్వంలో పని చేసే మంత్రులు, వారి కుమారులు, అనుచరులు ఎవ్వరైనా సరే తప్పు చేస్తే చర్యలు తీసుకోవాలే కానీ కేసులు పెట్టకుండా పోలీసులపై ఒత్తిడి చేయడం, పెట్టిన కేసులను నీరుగార్చడం వలనే బడుగు, బలహీన వర్గాలు, దళితులపై దాడులు, హత్యలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని భారత చైతన్య యువజన (బీసీ వై )పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. నర్సీపట్నం సిటీ క్లబ్లో ఆదివారం యాదవ సంఘం నాయకులు ఒమ్మి నరసింగరావు (వంశీ మాస్టర్) సభాధ్యక్షతన జరిగిన బహుజన పోరాట సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పు చేసిన వారిని కేసులు పెట్టి శిక్షలు విధించేలా తప్ప కేసులు పెట్టకుండా పోలీస్ వ్యవస్థ పై ఒత్తిడి తేవడం సరికాదన్నారు. పోలీసులకు స్వేచ్ఛనిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందన్నారు . పోలీస్ వ్యవస్థను తాను తప్పు పట్టట్లేదని పోలీసులు కేసులు విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అలా జరిగినప్పుడే రాష్ట్రంలో నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అరాచక పాలన చేస్తే ప్రజలు ఏ విధమైన తీర్పునిస్తారో ఈ ఎన్నికలలో చూసామన్నారు. ప్రజలు ఓట్లు వేసి ఒక పార్టీని అధికారంలోకి తీసుకు వస్తే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులమతాలకతీతంగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారిన పరిపాలన మారటం లేదని, రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలు, దళితులపై దాడులు తగ్గటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పాలన, రాచరిక పాలనను అంతం పలకాలనే ఉద్దేశంతోనే బీసీవై పార్టీ స్థాపన జరిగిందని, సరికొత్త విధానం, మార్పు, ప్రజా రాజకీయం రావాలనే లక్ష్యంతోనే ముందడుగు వేస్తున్నామన్నారు. బిసీలపై ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు జరిగినా తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

గత 6 నెలల కాలంలో 150 పైగా మహిళలపై అత్యాచారాలు, సామాన్యులపై దాడులు జరిగితే ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడటం లేదన్నారు. బీసీవై పార్టీ ఒక ఆశయంతో, లక్ష్యంతో ప్రజల కోసం పోరాటం చేస్తూ ముందుకు వెళు తుందన్నారు. ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వాలు ఏ వర్గాలనైతే అణిచివేసాయో, ఏ వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటూ దాడులకు తెగ పడుతుందో అటువంటి బాధితుల పట్ల బీసీవై పార్టీ అండగా ఉంటుందన్నారు.

హతుడు సర్వసిద్ధి నాగేశ్వరావు కుటుంబానికి రూ.లక్ష సాయం : గత ఏడాది నవంబర్ 17న హత్యగావి%శీ%పబడిన సర్వసిద్ధి నాగేశ్వరరావు కుటుంబానికి రూ. లక్ష సాయం వేదికపై బీసీవై పార్టీ తరపున రామచంద్ర యాదవ్ అందజేశారు. భవిష్యత్తులో పిల్లలు చదువు కూడా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా నర్సీపట్నం యాదవ సంఘం నుంచి 80 వేల రూపాయలు, అనకాపల్లి యాదవ సంఘం నుంచి 70 వేల రూపాయలు మొత్తం కలిపి రెండు లక్షల 50 వేల సాయం చేసినట్లు నర్సీపట్నం యాదవ సంఘం నాయకులు నర్సింగరావు తెలిపారు. సమావేశంలో బిసివై నాయకులు నమ్మి అప్పలరాజు,సుధాకర్ యాదవ్, దేవర అనూష, మిడియం బాబురావు, హరి యాదవ్, నియోజకవర్గ ఇంచార్జ్ జోగా చంద్రమౌళి, యాదవ హక్కుల సమితి నాయకులు ఇసరపు శేఖర్, పాల రమేష్, వియ్యపు భూలోక నాయుడు, బ%శీ%కు అప్పారావు, ఎలమంచిలి రమణ, పిల్లా వెంకటేశ్వరరావు, ఒమ్మి నూకరాజు, నాలుగు మండలాల నుంచి యాదవ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ మెగా మోడల్ టెస్ట్ కు అనూహ్య స్పందన..







**కురుపాం/ జియ్యమ్మ వలస, పెన్ పవర్, జనవరి -5.** మండలంలోని మేరంగి సెంటర్ సమీపంలో గల తిరుమల సాయి హై స్కూలులో ఆదివారం నాడు జవహర్ నవోదయ మెగా మోడల్ టెస్ట్ జరిగింది ఈ మోడల్ టెస్ట్ అను హ్య స్పందన లభించింది ఈ టెస్ట్ లో పార్వతీపురం మన్యం శ్రీకాకుళం విజయనగరం జిల్లాల పరిధిలోగల 17 మండలాల నుండి విద్యార్థులు 400 మంది పాల్గొన్నారు ఈ మోడల్ టెస్ట్ కు హాజరైన విద్యార్థికి జనవరి 18వ తేదీన జరగబోవు ప్రవేశ పరీక్షకు ముందుగా భయం పోగొట్టి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తద్వారా అత్యధిక మార్కులు సాధించుటకు అవకాశం ఉన్నాయని తిరుమల సాయి హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ ఈ సందర్భంగా తెలిపారు ఈ మెగా మోడల్ టెస్ట్ లో మొదటి మూడు బహుమతులు పొందిన వారికి తిరుమల సాయి హై స్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి బహుమతులు అందజేశారు మొదటి బహుమతి మండంగి కార్తికేయ రెండవ బహుమతి బోనెల భారతి మూడవ బహుమతి పొట్నూరు చైత్ర ఈ మోడల్ మెగా టెస్టులో 17 మండలాల నుండి వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్క మండలంలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## మొండిగడ్డ పంచాయతీలో ప్రశాంతంగా ముగిసిన పేసా ఎన్నికలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం మొండిగడ్డ పంచాయతీలో స్థానిక సర్పంచ్ అడపా ప్రియాంక అధ్యక్షతన, డిప్యూటీ తహసీల్దార్ సీతారం పేసా ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 2014 సంవత్సరంలో జరిగిన పిసా ఎన్నికల కంటే ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో ప్రజలు పేసా చట్టంపై అవగాహన కలిగి ఉండటంతో అవగాహన కలిగిన యువకులను ఎన్నుకున్నారు.మొండిగడ్డ గ్రామపంచాయతీలో మూడు వేసా గ్రామ సభ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినప్పటికీ ఒక సెగ్మెంట్లో మాత్రం ఉపాధ్యక్షునికి ఎన్నిక ద్వారా ఎన్నుకోవడం జరిగింది. మొండిగడ్డ గ్రామంలో గబులంగి పెద్దబ్బాయి ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాగా గెమ్మెలి అప్పారావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తోట్ల గొంది పేసా సెగ్మెంట్లో గబులంగి సత్తిబాబు ఉపాధ్యక్షులుగా, గేదెల మహేష్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.బూరుగుపాకలు సెగ్మెంట్లో గబులంగి మోహన్ రావు ఉపాధ్యక్షుడిగా, నాగేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. గింజంగి గ్రామంలో సీందెరి భాస్కరరావును ఉపాధ్యక్షునిగా ఎన్నుకోగా పోత్తూరు రమణను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ ప్రియాంక, పంచాయితీ కార్యదర్శి పూర్ణచంద్రరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు పేసా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీతారాం సర్పంచ్ మరియు ఎంపీపీ సారాధ్యంలో ధ్రువీకరణ పత్రాలు అందించారు.



## సిరిబాలలో సిగ్నల్ కష్టాలు

బిఎస్ఎన్ఎల్ అధికారులు చొరవ తీసుకోవాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీలో సిరి బాల దాని పరిసర గ్రామాలకు సిగ్నల్ కష్టాలు తప్పడం లేదు. గతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సిరిబాల గ్రామంలో బిఎస్ఎన్ఎల్ 2జి సెల్ టవర్ ను ఏర్పాటు చేశారు. బిఎస్ఎన్ఎల్ 2జి సెల్ టవర్ ద్వారా సిరిబాల దాని పరిసర ప్రాంతాలలో ప్రజలకు మొబైల్ సేవలు అందేవి. అయితే ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ అధికారులు దానిని 4జి లోనికి మార్చడంతో గత కొన్ని రోజులుగా సిరిబాల దాని పరిసర ప్రాంత ప్రజలకు సిగ్నల్ కష్టాలు తప్పడం లేదు. ఎవరికైనా ఫోన్లు చేయాలంటే జియో సిగ్నల్ ఉన్న ప్రాంతానికి వెళ్లి ఫోన్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.కావున బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సక్రమంగా సిగ్నల్ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వికలాంగులకు స్టిక్స్ పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు పాడి కృష్ణ



**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి5:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో తన సొంత నిధులతో సామాజిక సేవ నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు పాడి కృష్ణ నిరుపేదలకు,వికలాంగులకు ఆర్థిక సహాయం, వస్తు సహాయం చేస్తూ ఉంటారు. ఇందులో భాగంగా సమగిరి గ్రామంలో ఇద్దరు వికలాంగులకు స్టిక్స్(చేతి కర్రలు) అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెన్న స్వామి,గ్రామ పెద్దలు సెగ్గే గంగరాజు,సెగ్గే నూకరాజు, అరకు చిన్నబ్బాయి,సెగ్గే వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# పేసా కమిటీ ఉపాధ్యక్షుడిగా గొర్లే వీర వెంకట్ భారీ మెజార్టీతో గెలుపు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర అధ్యక్షతన గూడెం కోలనీ, గూడెం,పూజారి పాకలు, నూతులు,మాలిగూడ సెక్టర్ పేసా ఎన్నికలలో గొర్లె వీర వెంకట్ సమీప ప్రత్యర్థి పై సుమారు 130 ఓట్ల పైచిలుకు మెజారిటీతో గెలుపొందారు. వీర వెంకట్ జనసేన పార్టీ అరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఉన్నారు. ఈయన ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండటంతో అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా మండలంలో వ్యవహరిస్తున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా నిర్వహించిన ఈ ఎన్నికలలో సమీప ప్రత్యర్థి పై భారీ మెజార్టీతో వీర వెంకట్ విజయం సాధించటంతో జనసేన పార్టీ నాయకులతోపాటు, పలువురు ఆయనను అభినందిస్తున్నారు. కార్యదర్శిగా ముక్కలి గిరి ఎన్నిక కాబడ్డారు. ఎన్నికైన ఉపాధ్యక్షులు వీర వెంకట్, కార్యదర్శి గిరిలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉలం చిన్నయపడాల్ ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అప్పలసూరి, ఎంపీటీసీ రీమెల రాజేశ్వరి, పంచాయతీ సెక్రెటరీ బాలకృష్ణ, ఉపసర్పంచ్ రాంబాబు, కూటమి నాయకులు ముక్కలి రమేష్,కొర్ర బలరాం,గొర్లె కోటేశ్వరరావు, పసుపులేటి రామకృష్ణ,రీమెల పాల్, గుంట బుజ్జి బాబు, వైసీపీ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) పోరాటఫలితంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం.

- అల్లూరి జిల్లాలో ఉన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి
- ఖాళీగా ఉన్నా లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి
- లైబ్రరీ లు ఏర్పాటు చేయాలి
- ( ఏఐఎస్ఎఫ్ ). డిమాండ్




**పాడేరు, పెన్ పవర్ జనవరి 5.**అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ )పోరాట పాలితంగా ప్రభుత్వజూనియర్ కళాశాల లో మధ్యాహ్నభోజనపథకానికి ప్రభుత్వం అమలు చేసిందని అల్లూరి జిల్లా (ఏఐఎస్ఎఫ్) అధ్యక్షులు వి.కృష్ణ ప్రకటన కు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్థిక స్థోమత లేని ఎంతోమంది గిరిజన విద్యార్థిని విద్యార్థులు వసతి గృహల్లో సీట్లు దొరకక పోయిన డేస్ కాలర్ గా ఇంటి నుండి వచ్చి చదువు కుంటున్నారన్నారు. అయితే దూర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు కాలేజీకి రావాలనే తపనతో ఉదయాన్నే తొమ్మిది గంటలకు హాజరావుతున్నారన్నారు. ఇటువంటి తరుణంలో మధ్యాహ్నభోజన సమయంలో వారు ఇంటికి తిరిగి వెళ్లలేక ఆవేదన చెందుతూ,ఆకలి తోనే ఉంటూ,సాయంత్రం నీరసంగా ఇంటికి వెళ్లేవారనీ గుర్తు చేశారు.ఈ విషయాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) విద్యార్థిని విద్యార్థులతో ధర్నా రాస్త,రోకో నిరసనలు చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడం వల్ల కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజనపథకం అమలు చేసిందన్నారు,అంతే కాకుండా ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు.ఏఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కూడా లైబ్రరీ లేదన్నారు.దీన్ని వల్ల ఇంటర్మీడియట్ చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన ఎలా అందుతుందని ప్రశ్నించారు. కాబట్టి విద్యార్థిని విద్యార్థుల సమస్యల పై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలనీ,ప్రతి ప్రభుత్వజూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతు పోటీ పరీక్షలకు సిద్దమౌతున్న విద్యార్థిని,విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటు చేసి న్యాయం చేయాలన్నారు.

ఈ కార్యక్రమం లో (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి తనీష్, ఎస్ రాశి, వి.సుహాసిని, కె.గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## విజయాలు వెనుక తల్లిదండ్రుల కృషి అపారం

- క్రీడాకారులు జాతీయ స్థాయి లో పతకాలు సాధించటం అభినందనీయం
- వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 05** :విశాఖకి చెందిన స్కెటర్లు జాతీయ స్థాయి లో పతకాలు సాధించటం అభినందనీయమని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు అన్నారు. ఆదివారం సాయంత్రం విశాఖ స్కెటింగ్ అసోసియషన్ అధ్వర్యం లో జాతీ య స్థాయి లో పతకాలు సాధించిన స్కెటర్లకు, కోచ్ లకు అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు సాధించే విజయాల వెనుక తల్లిదం డ్రుల కృషి అపారమని అన్నారు. క్రీడలు విద్యా ర్థుల వికాసానికి ఉపయుక్తంగా నిలుస్తాయని అన్నారు. తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. వి.ఎం ఆర్డీ.ఏ పరంగా అవసరమైన సహకారాన్ని, రా ష్ట ప్రభుత్వం నుంచి తోడ్పాటును క్రీడలకు సం పూర్ణంగా అందిస్తామని చెప్పారు. అంతర్జాతీ య స్థాయి లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయ స్థాయి లో పతకాలు సాధించిన స్కెటర్లను ,కోచ్లను సత్క రించారు.

ఈ కార్యక్రమం లో అసోసియషన్ ప్రతినిధులు, స్కెటర్లు పాల్గొన్నారు.

## కూటమి నేతలు ఆత్మీయ సమావేశం

ప్రధాని సభ ఏర్పాట్లపై సమీక్షించిన కూటమి నేతలు






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం జనవరి .05** :ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 08 న పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లపై ఆదివారం జిల్లా తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో సమీక్ష జరిగింది ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు , జిల్లా ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మం త్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివా సరావు , రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , శాసనసభ్యు లు వెలగపూడి రామకృష్ణబాబు ,గణబాబు , గౌతు శిరీష, వంశీకృష్ణ శ్రీనివాస్ , పంచకర్ల రమేష్ , సుందరపు విజయ్ కుమార్ , బెందాళ అశోక్ , వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , విజయనగరం లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , పీలా గోవింద సత్యనారాయ ణ, బత్తుల తాతబ్బాయి , మారి టైం చైర్మన్ దామచర్ల సత్య , బిజెపి నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్రారెడ్డి , దాడి రత్నాకర్ , కొట్ని బాలాజీ, లాలం భవాని, బండారు అప్పలనా యుడు, లాలం కాశి నాయుడు, బుద్ధ నాగ జగదీశ్వర్ రావు, గిడ్డి ఈశ్వరి, మల్ల సురేంద్ర, కిడారి శ్రావణ్ కుమార్, దొన్ను దొర, సీతం రాజు సుధాకర్, పోలమరశెట్టి శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## దినకార్యం ఖర్చులకు వాసుపల్లి రూ.5000 సాయం

- బాలకృష్ణ వీరాభిమాని రమణ మృతి తీరని లోటు
- ప్రజలే దేవుళ్ళుగా నిరంతర ప్రజాసేవలో వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 05** :అధికారం లేకున్నా.. ప్రజలే దేవుళ్ళుగా భావించి వారికి నిరంతరం తన సొంత నిధులతో సహా యమందిస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ మరో సారి తన దక్షిణ నియోజకవర్గానికి బాంధవుడి గా చాటుకున్నారు. 27వ వార్డు జగదాంబ వెల మతోటకు చెందిన బాలకృష్ణ వీరాభిమాని వల్లి రమణ స్ట్రోక్ తో చనిపోవడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందిలి. విషయం తెలుసుకు ని మృతుడి కుమారుడు శ్యాముకు తన సొంత నిధులతో ఆదివారం 104 కార్యాలయంలో రూ. 5000 నగదు నీ వాసుపల్లి గణేష్ కుమార్ అంద జేసి భరోసా కల్పించారు. వాసుపల్లి గణేష్కు మార్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర సినీ హీ రో నందమూరి బాలకృష్ణ వీరాభిమానిగా వల్లి రమణలి ఎన్నో సేవలందించారన్నారు. అభిమా నిగా ఉన్న సరే.. వ్యక్తిగతంగా తనని కూడా అంతగానే అభిమానించేవాడని వాసుపల్లి గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు కుటుంబాని కి తీరనిదని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూ తి తెలియజేశారు. ఏ కష్టం వచ్చినా తను తోడు గా ఉంటానని కుమార్ శ్యాంకు ధైర్యం నింపారు.

# నగరానికి సంక్రాంతి శోభ






- రద్దీగా వస్త్ర దుకాణాలు
- స్తంభించిన ట్రాఫిక్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 5:** సంక్రాంతి సందర్భంగా నగరంలోని జగదాంబ జంక్షన్,పోలీస్ బెరెక్స్, పూర్ణ మార్కెట్ పందుల సందు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. వస్త్ర దుకాణాలు రద్దీగా మారడంతో వ్యాపారుల ముఖాలలో ఆనందం నింపింది. ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించారు. అంబులెన్సుకు కొంత ఆటంకం ఏర్పడినా పోలీసులు సహకారంతో ట్రాఫిక్ ను నియంత్రించారు. నగర పోలీసులకు ట్రాఫిక్ సిబ్బందికి నేవీ డే సందర్భంగా మరియు ముఖ్యమంత్రి పర్యటనలు ప్రధానమంత్రి పర్యటనతో పోలీసులపై పని భారం పెరిగింది. సంక్రాంతి సందర్భంగా వర్ష సెలవులు రావడంతో ముందస్తుగా వస్త్రారు దుకాణాలు షాపింగ్ మాల్స్లో జనం రద్దీ పెరిగి వ్యాపారాలు ఊపందుకున్నాయి. నగర ప్రజలు రెడ్డి సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.





# గురుకుల,సంక్షేమ వసతి గృహాలులో





### విద్యార్థుల పట్ల,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యా లు కల్పిస్తుంది

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### డా. డోలా బాల వీరాంజనేయస్వామి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 05** :విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌక ర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సం క్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం నాడు విశాఖలోని శ్రీకృష్ణాపురం డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మం త్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది, మరు గుదొడ్లు, పరిసరాలు పరిశీలించిన మంత్రి పాట పారిశుధ్య నిర్వహణ లేమి పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరిం చారు. ఈ సందర్భంగా..ఆయన మాట్లాడు తూ,విద్యార్థులకు తమ ప్రభుత్వం అన్ని సౌక ర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి అన్నారు. విద్యార్థుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.





## లవ్ ఫర్ హ్యుమానిటీ ట్రస్ట్ బియాన్ డోనర్ భాగస్వామ్యంతో సేవా కార్యక్రమం





**చింతపల్లిపెన్ పవర్ జనవరి 5:-** మండలం లోని చిన్నగడ్డగ్రామంలోనిర్వహించడంజరిగింది ఈ కార్యక్రమంలో భరోసా లవ్ ఫర్ హ్యుమానిటీ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ అవినాష్ అట్టాడ గారు మరియు చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య పాల్గొన్నారు

ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులుఅవినాష్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా గిరిజనుల జీవితాల్లో ఆనందం నింపే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు అందులో భాగంగానే గ్రామంలో వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని దీనితోపాటు విద్యార్థులకు విద్యా కిట్లు అందజేయడం జరిగిందని అన్నారు గ్రామస్తులతోమాట్లాడుతూ మీ అందరూ మా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని మీకు ఏ సమయంలోనైనా సహాయమైనా చేయడానికి నేను సిద్ధంగా ఉంటానని అన్నారు కోవిడ్ మహమ్మారి సమయంలో మా ట్రస్టు ద్వారాగిరిజనప్రాంతాల్లో సేవలందించాను అని అన్నారు భవిష్యత్తులో మీకు ఎప్పుడు తోడుగా ఉంటాను అన్నారు గ్రామంలోని పెద్దలు చిన్నారి లతో కలిసి నందుకు ఆనందం తో నాహృదయానికి ప్రేరణ కలిగిందని అన్నారు జెడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ భరోసా లవ్ ఫర్ ఇమానిటీ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు గురించి కొనియాడారు .మీరు చేస్తున్న ఈ కార్యక్రమాలు మా గిరిజనుల గుండెల్లో శిరస్థాయిగా ఉంటాయనిఅన్నారు. మీరు ఈ ప్రాంతంలో ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు ట్రస్ట్ మా మండలంలో చేస్తున్న కార్యక్రమాలు మాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని మండల ప్రజల తరఫున కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలోభర సలవ్ ఫర్ హ్యుమానిటీ ట్రస్ట్ కార్యదర్శి బల్లా శ్రీనివాసరావు సలహా దారులు కమల్ కుమార్ మరియునాగేంద్ర బాబు వైస్ఎంపీపీ భూసరి కృష్ణారావు నరేష్ కవడం ఈశ్వరరావు, కిలో అప్పారావు రామ్మూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంత అభివృద్ధికి అధికా నిధులు కేటాయెంచాలని నారా లోకేష్ ని కోరిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.





**పాడేరు,పెన్ పవర్(జనవరి 5.** అల్లూరి జిల్లా పాడేరు.విశాఖ పట్నం వచ్చిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి గిరిజన ప్రాంత అభివృద్ధికి అధికా నిధులు కేటాయించాలని అలాగే స్కూల్ భవనాలు మరమ్మతులు అభివృద్ధి చేయాలని స్కూల్స్ లో కొత్త భవనాలు మంజూరు చేయాలని నారా లోకేష్ ను జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ మహేష్ బాబు క్యాలెండర్ ఆవిష్కరణ






**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జనవరి 05:** గ్రేటర్ విశాఖ సిటీ వైడ్ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ సరస్వతి పార్క్ అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా అభిమానుల మధ్య కోలాహలంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో కృష్ణ అండ్ మహేష్ బాబు సీనియర్ అభిమానులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అభిమానుల కేరింతల మధ్య కోలాహలంతో పరస్పరం నూతన సంవత్సర కాలెండర్లు అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా వారందరు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న కృష్ణ అండ్ మహేష్ బాబు ఫాన్స్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మహేష్ బాబు కి వారి కుటుంబానికి భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని రాబోయే చిత్రాల్లో అఖండమైన విజయాన్ని సాధించాలని తెలిపారు.

## 23 సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులుకలిసినశుభవేళ :-



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 5 :** స్థానిక సీఏహెచ్ స్కూల్ లో చదివిన 2001-2002 సంవత్సరములు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 23 సంవత్సరాల తరువాత, దూర ప్రాంతాల నుండి వచ్చి, ఒకరినొకరు కలుసుకోని, ఒకరి ముఖంలో ఒకరు చూసుకుని . సి ఎ హెచ్ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సందడి చేశారు. ఆనాటి జ్ఞాపకాలను నెరవేసుకుని ఒకరి ఒకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి ఎ హెచ్ ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ సాగిన రామరాజు పడాల్, ఉపాధ్యాయులు తగ్గి త్రిమూర్తులకు పూర్వ విద్యార్థులు సన్మానించారు. అనంతరం లంబసింగి వద్ద ప్రేమ విందును ఏర్పాటు చేసుకొని ఉత్సాహంగా గడిపారు.

# కోర్బా నగర మేయర్, కార్పోరేటర్లు సందర్శన





● జీ.వీ.ఎం.సీ కార్యదర్శి బి.వి. రమణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 05 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు, నగర సుందరీకరణ నిర్వహణ ఆకట్టుకున్నాయని ఛత్తీస్గఢ్ రాష్ట్రం కోర్బా నగర మేయర్ రాజా కిషోర్ ప్రసాద్ , చైర్ పర్సన్ శ్యామ్ సుందర్ సోని మరియు 20 మంది కౌన్సిల్ సభ్యులు తెలిపారని జీవీఎంసీ కార్యదర్శి బి.వి. రమణ పేర్కొన్నారు. ఆదివారం నగరాల అధ్యయన యాత్రలో భాగంగా కోర్బా నగర పాలక మేయర్ , చైర్పర్సన్ ,కౌన్సిల్ సభ్యులు మహావిశాఖ నగరపాలక సంస్థను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం వారు జీవీఎంసీని సందర్శించారన్నా రు.జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జీయాని శ్రీధర్ మాట్లాడుతూ నగరాలు దేశ అభివృద్ధికి పట్టు కొమ్మలని . నగరాల కౌన్సిల్ సభ్యులు అధ్యయ న యాత్రలో భాగంగా ఇతర నగరాలును సంద ర్శించడం ద్వారా ఆ నగరాల అభివృద్ధి కార్యక్ర మాలను ఆదర్శంగా తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.జీ.వీ.ఎం.సీ కార్యదర్శి బి.వి. రమణ మాట్లాడుతూ చతిస్గడ్ రాష్ట్రం కోర్బా నగర మేయర్ , చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు విశాఖ నగరాజ్యాన్ని యాత్రలో భాగంగా జీ.వీ. ఎం.సీ ను సందర్శించాన్నారు. నగర మేయర్ గురగాని హరి వెంకట్ కుమారి జి.వి.ఎం.సి కమి షనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ ఆదేశాల మేర కు డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ ఆధ్వర్యం లో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో విచ్చేసిన కోర్బా నగర ప్రతినిధు లకు జీవీఎంసి సచేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలు, ప్రాజెక్టులు, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, పారిశుధ్య నిర్వహణ, నగర పచ్చదనం , సుంద రీకరణ అభివృద్ధి తదితర కార్యక్రమాలపై పిపిటి ద్వారా వివరించడం జరిగిందని కార్యదర్శి తెలి పారు. అనంతరం కోర్బా నగర మేయర్, చైర్ప ర్సన్ మాట్లాడుతూ విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ ఆకట్టుకున్నదని, రోడ్ల అభివృద్ధి, కాలుష్య నియంత్రణ, పారిశుధ్య కార్మికుల విధి విధానాలు, నైట్ శానిటేషన్, భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థ నిర్వహణ, స్వయం సహాయక సంఘాల సహకారం తదితర జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయ ని,ఇతర నగరాలకు ఆదర్శంగా ఉన్నాయని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారన్నారు.అనం తరం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం మంది రాన్ని సందర్శించి అనంతరం సమావేశంలో పాల్గొన్నా రన్నారు.అనంతరం కోర్బనగర్ మేయర్కు.జీ.వీ ఎం.సీ జ్ఞాపికను అందించడం జరిగిందన్నారు.

## పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులను సన్మానించిన జడ్పిటిసి బాలయ్య



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 5:** చింతపల్లి మండలం పంచాయతీలోని అంతర్ల గ్రామంలో ఇటీవల ఎన్నికైన పీసా కమిటీ ఉపాధ్యక్షులు మరియు సెక్రటరీలుగా ఎన్నికైన గబులంగి నాగేశ్వరరావు, కవడం శివ సంతోష్ లను స్థానిక జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాల అమలుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ గిరిజన చట్టాలు అక్రమార్కుల చుట్టాలుగా మారాయి తప్పితే గిరిజనులకు ఒరిగిందేమీ లేదన్నారు. పిసా కమిటీ సభ్యులు చట్టాల అమలుకు కృషి చేయాలని ఆయన కోరారు. పిసా చట్టం పశిష్టంగా అమలైనప్పుడే గిరిజనులకు మేలు జరుగుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు నరేష్ ఈశ్వరరావు యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువుల తయారీపై యువ రైతులు చైతన్యం రావాలి :-

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి.




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 5 :** సేంద్రీయ ఎరువుల తయారీ పై యువ రైతులు విద్యార్థులు చైతన్యవంతులు రావాలని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పరిశోధన స్థానంలో సేంద్రీయ వ్యవసాయం కోర్సులు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త బాల కృషిచేయన్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంలో పంటకు ద్రవ జీవామృతం ఘన జీవామృతం వర్మికం పోస్ట్ నాట్ కంపోస్ట్ ఆజోల్ల తరహా ఎరువులను పెట్టుకోవాలన్నారు. ఈ ఎరువులను రైతులు సమకూర్చుకోవాలన్నారు పదోలాలు అత్యధిక పోషక విలువలు ఉంటాయని దీన్ని రైతులు తొట్టెల్లో పెంచుకోవాలన్నారు. ద్రవ ఘన జీవామృతాలను పశువుల మల మూత్రాలతో తయారు చేసుకోవచ్చు అని అన్నారు. వర్మికం పోస్ట్ నాడె పోస్టుకు తొట్టెల్లో అభివృద్ధి చేసుకోవాలని తయారీ విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సి ఎం ఎఫ్ రిసోర్స్ పర్సన్ రాజబాబు టీచింగ్ అసోసియేట్ బాబుజి నాయుడు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.







**చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ పథకం ఆధ్వర్యంలో వైద్య శిబిరం.**

**ఆర్ వి నగర్ వైద్యాధికారిణి సౌమ్య.**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 5:-** శీతల వాతావరణానికి తోడు వాతావరణ మార్పులు, ప్రభలుతున్న అంతుబట్టని వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్ బి నగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కే సౌమ్య అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ల ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలోని అంతర్ల గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆమె ముందుగా 42 మంది రోగులకు రక్త పరీక్షలు,120 మందికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రోగులు, దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ డి. రమణ మాట్లాడుతూ హెచ్ .ఐ.వి, సుఖ వ్యాధులు, టీబీ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. లింక్ వర్కర్ పార్వతి మాట్లాడుతూ గ్రామ%శీ%లో ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి ని గురించి తెలుసుకొని రక్త పరీక్షలు చేసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం వైద్యాదికారిణి సౌమ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం శీతల వాతావరణం కారణంగా చర్మ, ఉదర, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రతీ ఒక్కరూ విధిగా ఉన్ని దుస్తులు ధరించాలని, చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, వేడి పదార్థాలను మాత్రమే భుజించడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇటువంటి వాటిపై సిబ్బంది గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్ల హెల్త్ అసిస్టెంట్ ఎస్ . ప్రకాష్, ఎం. ఎల్. హెచ్. పి. ఇ .లక్ష్మి, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లకవరపేట పంచాయతీలో ప్రశాంతంగా పేసాఎన్నికలు







**నాలుగు గ్రామాలలో ఏకగ్రీవం**

**రెండు స్థానాలలో ఎన్నికలు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపేట పంచాయితీలో ఆరు రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన పేసా గ్రామ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ అధ్యక్షతన పేసా కమిటీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిముడు జ్యోతి బాబు సారాధ్యంలో నిర్వహించటం జరిగింది. లకవరపేట సెగ్మెంట్లో ఎన్నికలు నిర్వహించగా ఉపాధ్యక్షులుగా కంకిపాటి రామారావు, కార్యదర్శిగా శివరాత్రి నారాయణరావు ఎన్నిక కాబడ్డారు.కే. కోడిసింగి, కొత్తపాలెం రెవెన్యూ గ్రామాలకు నిర్వహించిన పీసా ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా కుంచేటి రాంబాబు, కార్యదర్శిగా వంతల నారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తూరు మామిడి, నేరెళ్ల బంధ గ్రామాలకు సంబంధించి నిర్వహించిన ఎన్నికలలో కంకిపాటి బుజ్జిబాబు ఉపాధ్యక్షులుగా,గెమ్మెలి భాస్కరరావు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంపంగిగొంది సెగ్మెంట్ కు సంబంధించి ఉపాధ్యక్షులుగా గెమ్మెలి లివికి,కార్యదర్శిగా కొర్ర రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గరికబంద సెగ్మెంట్ కు సంబంధించి ఉపాధ్యక్షులుగా వంతల అప్పారావు, కార్యదర్శిగా సిందేరి జోగిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సురవరం రెవెన్యూ గ్రామంలో నిర్వహించిన పేసా కమిటీ ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా కొర్ర గోపి, కార్యదర్శిగా కంకిపాటి ప్రకాశరావు ఎన్నికలలో గెలుపొందారు. గెలుపొందిన పిసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులకు పేసా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిముడు జ్యోతి బాబు ధ్రువీకరణ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## యావత్ దేశం మనవైపు చూసేలా

# ప్రధాని సభను విజయవంతం చేద్దాం





- విశాఖ వేదికగా జనవరి 08 జరిగే సభ నిర్వహ ణ, ఇతర ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి నారా లోకేశ్
- కూటమి ప్రజా ప్రతినిధులు, ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచన
- రోడ్ షో బాధ్యతలు గణబాబు, బహిరంగ సభ బాధ్యతలు పల్లా శ్రీనివాసరావుచూసుకోవాల్సిం దిగా నిర్ణయం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జనవరి 05** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక రీతిలో సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కృత జ్ఞతగా జనవరి 08వ తేదీన జరిగే ప్రధాన మం త్రి సభను, పర్యటనను విజయవంతం చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సింగిల్ అజెండాగా పెట్టుకొని అహర్నిశలూ శ్రమించా లని మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఈ నెల 08వ తేదీన విశాఖపట్టణం ఇంజనీరింగ్ కళాశా ల మైదానంలో జరిగే ప్రధాని బహిరంగ సభ, రోడ్ షో ఏర్పాట్లపై ఉత్తరాంధ్ర జిల్లాల అధికా రులు, రాష్ట్ర మంత్రులు కింజరాపు, వంగలపూ డి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాసు, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, స్థానిక ఎమ్మెల్యేలు, అనకాపల్లి, శ్రీకాకుళం, విజయన గరం, మన్యం, అల్లూరి జిల్లాల ఎమ్మెల్యేలు, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ, జేసీ, జీవీఎంసీ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి ఆదివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రధానమంత్రి పర్యటన, బహిరంగ సభ, రోడ్ షో ఏర్పాట్లు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు రవా ణా, భోజనం, తాగునీటి వసతి, పార్కింగు సదుపాయం తదితర అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ ప్రధాని మొదటి సారిగా రాష్ట్రానికి విచ్చేస్తున్నారని, మూడు పార్టీల నేతలు, ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, విజయ వాడ సభ కంటే అద్భుతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తోం దని, పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతోందని దానికి కృతజ్ఞత తెలుపుతూ మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రోడ్ షో ద్వారా ఆయన ప్రజలను పలకరించను న్నారని, ప్రజలు ప్రధానికి చేరువుగా ఉండేలా బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వెంకటాద్రి వంటిల్లు నుంచి ఏ యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన మైదానం వరకు రోడ్ షో ఉంటుందని, ప్రజలకు అభివా దం చేస్తూ సభా వేదికకు చేరుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ప్రధానితో పాటు, రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి రోడ్ షోలో పాల్గొం టారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా రోడ్ షోను నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు. డబుల్ బారికేడింగ్ కాకుండా సింగిల్ బారికేడింగ్ విధానానికి ప్రాధా న్యత ఇవ్వాలని సూచించారు. రోడ్ షో బాధ్య తలను ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పీ.జీ. వీ.ఆర్ నాయుడు (గణబాబు) చూసుకుంటా రని మంత్రి పేర్కొన్నారు. బహిరంగ సభ నిర్వ హణకు సంబంధించిన బాధ్యతలను పల్లా శ్రీనివాసరావు చూసుకోవాలని, గణబాబు, పల్లాకు అందరూ నేతలు సంపూర్ణ సహకారం అందించాలని సమీక్షలో భాగంగా మంత్రి లోకేశ్ నిర్ణయించారు. అధికారులకు ప్రజా ప్రతినిధులు సహకారంగా ఉండాలని సూచించారు. ఇదొక చరిత్రాత్మకమైన కార్యక్రమమని ఈ మూడు రోజులూ ప్రజాప్రతినిధులు ప్రధాన మంత్రి పర్య టనను సింగిల్ అజెండాగా పెట్టుకొని పని చే యాలని నిర్దేశించారు. గతంలో విజయవా డలో నిర్వహించిన రోడ్ షో ప్రధాన మంత్రికి ఒక మం చి అనుభూతిని ఇచ్చిందని అదే మాదిరిగా విశా ఖలో నిర్వహించే రోడ్ షో కూడా ప్రత్యేకంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధు లకు, అధికారులకు మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీ.పీ శంఖబ్ర త బాగ్చీ ఇక్కడ ఏర్పాట్లపై వివరించారు. అన్ని రకాల కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులను నియమించామని, వీ.వీ. ఐ.పీ, వీఐపీ వాహనాల పార్కింగు, ప్రజల వాహ నాలకు 26 ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం కల్పించామని మంత్రికి తెలిపారు. పాసుల జారీ కి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకున్నామ న్నారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేలా యంత్రాంగం అంకితభావంతో పని చే స్తోందని గుర్తు చేశారు. సమావేశం అనంతరం మంత్రి లోకేశ్ కలెక్టరేట్ పోర్టు కో వద్ద మీడియా తో పలు అంశాలపై మాట్లాడారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్ల గురిం చి వివరించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులుగా కొన్ని రాజకీయపరమైన అంశాలపై తనదైన శైలిలో స్పందించారు.

# మోడీజీ,వైజాగ్ స్టీల్ కు ప్రాణం పోయండి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 05** :జీ.వీ.ఎం.సీ 87వ పరిధి పోరాట కమిటీ ఆధ్వ ర్యం లో విశాఖ ఉక్కును పరిరక్షించాలని కోరు తూ , ఉద్యోగుల జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అలాగే సోమవారం నిర్వహించనున్న చలో కలెక్టరేట్ భారీ బైక్ ర్యాలీని జయప్ర దం చేయాలనీ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వాసిత కాలనీల్లో ఆదివారం పాద యాత్రలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు పరిరక్షణ కమిటీ కన్వీనర్ డి ఆదినారా యణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి విశాఖ జిల్లా పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కును సెయిల్ లొ విలీనం చెస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేసారు.విశాఖ ఉక్కు కు 3 సం " టాక్స్ హాలిడేస్ ప్రకటించాలని కోరారు సొంతగనులు కేటాయించాలని విజప్తి చేసారు ప్రస్తుతం ప్లాంట్ క్లిష్ట విపత్కర పరిస్థి తుల్లో ఉన్న దృష్ట్యా. ఉద్యోగులు నిర్వాసితులు కాంట్రాక్టు కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. అలాగే సోమవారం జరగనున్న బైక్ ర్యాలీలో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు భారీగా పాల్గొవాలని కోరారు. వడ్ల పూడి కూడలిలో మొదలై నిర్వాసిత కాలనీల మీదగా సాగిన ఈ పాదయాత్రలో పరి రక్షణ కమిటీ నాయకుల మంత్రి రాజశేఖర్,నీరుకొండ రామచంద్ర రావు, జె అయోధ్య రామ్, వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్ కార్మిక నాయకులు ప్రగడ వేణుబాబు, గ్రామ కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, బొడ్డ గోవిందా,ఎన్నెటి రమ ణ, చిత్రాడ రమణ దుగ్గపు దానప్పలు జి వి సుబ్బయ్య దుగ్గపు రవి,కె వి నారాయణ, ప్రగడ శంకరరావు, ప్రగడ రాము,తదితరులు పాల్గొ న్నారు .

# కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 05** :కోడి పందాలు, పేకాట నిర్వహించే వారిపై ఇప్పటికే నిఘా పెట్టామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, గతంలో పేకాట, కోడి పందాల్లో అరెస్ట యిన వ్యక్తులను మండల ఎగ్జిక్యూటివ్ మెజి స్ట్రేటు వద్ద బైండోవరు చేయాలని అధికారుల ను ఆదేశించిన జిల్లా విజయనగరం జిల్లాలో కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 5న హెచ్చరించారు.సంక్రాంతి పండగ వస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే వారిపై చట్టపర మైన కఠిన చర్యలు తప్పవన్నారు. కోడి పందా లు, పేకాటలు నిర్వహించడం, బెట్టింగులకు పాల్పడడం చట్టరీత్యా నేరమన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా, లేదా అటువంటి వ్యక్తులను ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్ప వన్నారు. ఇందుకుగాను కోడి పందాలు నిర్వ హించే వారిపైనా, కోడి కత్తులను తయారు చేసే వారిపైనా, కోడిపుంజులకు కత్తులు కట్టిన వారిపై నా నిఘా పెట్టామన్నారు. గతంలో ఇదే తరహా నేరాలకు పాల్పడి, అరెస్టు అయిన వ్యక్తులను స్టేషనుకు పిలిచి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రే టు వద్ద బైండోవరు చేయాలని, ఎటువంటి అ సాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా బాండు లను ఎగ్జిక్యూట్ చెయ్యాలని అధికారులను ఇ ప్పటికే ఆదేశించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.




# ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని

- పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- పట్టణ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా నిలుస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్‌లి
- కార్పొరేషను, మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న
- ప్రజలకు ఉచితంగాఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ సేవలు అందుబాటులో ఉంటాయి.




**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 05** :జిల్లాలోని విజయనగరం 1వ పట్టణ, 2వ పట్ట ణ, విజయనగరం రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని మున్సిపల్ ప్రాం తాల్లో నివసిస్తున్న ప్రజలు సంక్రాంతి పండగ సందర్భంగా తమ స్వంత ప్రాంతాలకు వెళ్ళే

సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగ తనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్. ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మోనటరింగు సిస్టం) సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 5న కోరారు.

దొంగతనాల నియంత్రణకు రాష్ట్ర పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టం (ఎల్.హెచ్. ఎం. ఎస్)ను ప్రత్యేకంగా రూపొందించిందన్నారు. ఈ విధానం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఇల్లు విడిచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లోనే ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఈ మొబైల్ యాప్ సేవలు విజయనగరం 1వ, 2వ, రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని కార్పొరేషను, మున్సిపల్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి అందుబాటులో ఉందన్నారు. ఈ ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ విని యోగం వలన ప్రజల ఆస్తుల రక్షణకు కవచంలా పని చేస్తుందన్నారు. ఈ పోలీసు స్టేషను పరిధి లోని ప్రజలెవరైనా తాము ఇల్లు విడిచి తమ స్వంత అవసరాలు లేదా పనులు లేదా ఉద్యోగ రీత్యా లేదా పండగలకు లేదా ఏదైన ఇతర కారణాల వలన బయట ప్రాంతాలకు వెళ్తు న్నట్లుగా సంబంధిత పోలీసు స్టేషనుకు ముం దస్తు సమాచారాన్ని అందించినట్లయితే పోలీ సులు ఎల్.హెచ్.ఎం.ఎస్.సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తారన్నారు. ఇందుకుగాను వారు తమ స్మార్ట్ ఫోనులో గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎల్.హె చ్.ఎం.ఎస్. యాప్ ను డౌన్లోడు చేసుకొని, ఇంటి నుండే తమ పేరు, ఫోను నంబరు, లొకేషను వంటి ఇతర వివరాలను, ఎల్.హెచ్.ఎం.ఎస్. సేవలను ఎప్పటి నుండి ఎప్పటి వరకు పొందా లని అనుకుంటున్నారన్న విషయాలను యాప్లో నమోదు చేసి, రిక్వెస్ట్ పంపాలన్నారు. రిక్వెస్ట్ పంపిన తరువాత వారి మొబైల్ నంబరుకు ఒక రిజిస్ట్రేషను నంబరు వస్తుందని, ఈ నంబరునే యూజర్ ఐడిగా పొం దవచ్చునన్నారు. ఇలా రిక్వెస్ పంపిన తరువా త సంబంధిత పోలీసు స్టేషను నుండి పోలీసు లు సదరు ఇంటిని సంద ర్శించి, సిసి కెమెరాల ను ఏర్పాటు చేసి ఆయా ఇండ్లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తారన్నా రు. నిఘా కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరా లతో ఈ యాప్ ను అనుసంధానం చేయడం వలన దొంగతనంలు జరగకుండా నియంత్రిం చవచ్చునన్నారు. ఎవరై నా అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాలలోకి ప్రవేసించిన వెంటనే పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం చేరవేస్తూ, అలారం మ్రోగుతుంద న్నారు. దీనితో పోలీసు లు అప్రమత్తమై, సం బంధిత పోలీసు స్టేషనుకు సమాచారం అందించి, దొంగతనాలు జరగకుం డా సులువుగా నియంత్రించడంతోపాటు, నింది తులను కూడా రెడ్ హ్యాండడ్ గా పట్టుకోవచ్చు నన్నారు. విజ యనగరం 1వ, 2వ, రూరల్, బొబ్బిలి, నెల్లిమర్ల పోలీసు స్టేషను పరిధిలోని కార్పొరేషను,ము న్సి పల్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ల్. హెచ్. ఎం.ఎస్. సేవలను సద్వినియో గం చేసుకోవ చ్చునన్నారు. ఈ ప్రాంతాల్లో నివ సించే ప్రజలు ఎప్పుడు ఇతర ప్రాంతాలకు వెళ్ళా లన్నా ఎల్.హెచ్.ఎం.ఎన్. సౌకర్యాన్ని ఉచితం గా వినియోగించుకోవాలని, దొంగతనాల నియం త్రణలో పోలీసులకు సహకరించాలని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

# అక్రమ మట్టి తవ్వకాలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 5** :మండలంలోని యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా కొనసాగుతుంది .ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణకి మట్టి రవాణా ఆదివారం జోరుగా సాగింది. తాటి యాకుల గూడెం నుండి తెలంగాణ రాష్ట్రమైన అశ్వరావుపేట గ్రామానికి ట్రాక్టర్లతో మట్టి అక్రమార్కులు సరఫరా చేస్తున్నారు. రాష్ట్రాల దాటి మట్టి అక్రమ రవాణా సాగుతుంటే రెవెన్యూ శాఖ అధికారులు చూచి చూడనట్లుగా వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ట్రాక్టర్ ట్రక్కు మట్టి 800 నుండి 1000 రూపాయలు వసూళ్లు చేసి అక్రమార్కులు లక్షల్లో గడిస్తున్నారు. ఆదివారం కావడంతో అధికారులు అందుబాటులో ఉండరని భావించిన మట్టి మాఫియా ఉదయం నుండి రాత్రి వరకు రెండు జెసిబి లతో 15 ట్రాక్టర్లతో మట్టి రవాణా సాగిస్తున్నారు. మట్టి రవాణా ఇంత సాగుతున్న గాని రెవెన్యూ శాఖ స్పందించడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణకి మట్టి రవాణా కాకుండా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. దీనిపై జీలుగుమిల్లి ఇన్చార్జి తహసిల్దారు స్లేవా జోజిని ఫోనులో వివరణ అడగగా అందుబాటులో లేరు.

## హైందవ శంఖారావ బహిరంగ సభకు తరలి వెళ్ళిన హిందూ కార్యకర్తలు





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 5:** విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి 30 బస్సులలో హిందూ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. వీరందరికీ ఆదివారం ఉదయం గండేపల్లి మండలం మురారి వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, అల్పాహారం ఏర్పాటు చేశారు. అలాగే విజయవాడ సమీపంలో గన్నవరం వద్ద సిద్ధార్థ కాలేజీ దగ్గరలో సాయంత్రం పులిహార పంపిణీ చేశారు. ఈ ఏర్పాట్లను కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ధార్మిక స్వాతంత్ర్య పోరాటానికి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం పూరించబోతున్నట్లు పేర్కొన్నారు. హిందూ ఆలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్?తో దేశవ్యాప్తంగా ఈ సభలు జరుగుతున్నాయని నాగేంద్ర చౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శంఖారావాన్ని పూరించి సభలకు అంకురార్పణ చేస్తున్నారన్నారు.

## నిమ్మకాయల సురేష్ కి ఘన సన్మానం



**అమలాపురం రూరల్, పెన్ పవర్,డిసెంబర్,5:**
ప్రపంచంలోని అంధులందరికి అక్షర జ్ఞానాన్ని లూయిస్ బ్రెయిలీ ప్రసాదించి బావ ప్రకటన భావవ్యక్తీకరణకు అవకాశం కల్పించారని జిల్లా రెవెన్యూ అధికారి ఇన్చార్జ్ కె.మాధవి అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన నందు లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినాన్ని పుర స్కరించుకుని విభిన్న ప్రతిభా వంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో అంతర్జాతీయ విభిన్న అందుల ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు అలం కరించి పుష్పగుచ్చాల తో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ప్రమాదవశాత్తూ చిన్న తనంలోనే చూపు కోల్పోయాడన్నారు. ఆ చిన్నారిలో వున్న అద్భుత ప్రతిభను గమనించిన తండ్రి చెక్కపై మేకులను అక్షరాల రూపంలో బిగిం చి వాటిని తాకడం ద్వారా లూయీస్ బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలి గించాడన్నారు. అంధుల పాఠశా లలో పుస్తకాలన్నిటినీ కాగితంపై మేకులతో ఉబ్బె త్తుగా చేసి తడ మడం ద్వారా విద్యా బోధన చేసేవారని, ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం అందరికీ సాధ్యపడేదికాదని మ రల దాదాపు 11 సంవ త్సరాల పరిశోధనల అనంతరం అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడనీ,ఈ లిపికి ఆయన పేరు మీదగానే నామకరణం చేయడంతో బ్రెయిలీ లిపి అని పేరు వచ్చిందన్నారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి మరల నిరంతరం శ్రమించి సున్నితమైన సులభతరమైన డెకా పాయింట్ కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరు పై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి చేసి ఎంతో మంది అంధులను విద్యా వేత్తలుగా, శాస్త్ర వేత్తలుగా, చిత్రకారులుగా అనేక రంగాల్లో బ్రెయిలీ లిపితో అగ్రభాగాన నిలిచేట్లు చేసిన లూయిస్ బ్రెయిలీ అంధుల అక్షర ప్రదాతగా ఎన్నటికీ వెలుగొందుతూనే ఉంటార న్నారు.అంధుల అక్షర శిల్పి బ్రెయిలీ అంధులు సైతం సమాజాభివృద్ధిలో భాగ స్వాములు కావాల్సిందేనన్న ఆశయంతో వారి భావవ్యక్తీ కరణ, బావ ప్రకటన, విద్యా ర్జన కోసం ప్రత్యేక లిపిని రూపొందించారన్నారు. బ్రెయిలీ క్షయ వ్యాధితో నాలుగు పదుల వయసులోనే 1852 జనవరిలో కన్నుమూసారని తెలిపారు. ప్రభుత్వం ముద్రించిన బ్రెయిలీ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఇన్చార్జి వివిఎస్ లక్ష్మణరావు, హరి మనోవికాస కేంద్రం చైర్మన్ రాజశేఖరరావు, అంధుల విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోతులు సరి రహదారి నిర్మాణం మరి...

**గోపాలపురం ,పెన్ పవర్, జనవరి 5:**గోపాలపురం నుండి దొండపూడి వెళ్లే ప్రధాన రహదారికి గోపాలపురంలో గోతులు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. మండలంలోని పలు గ్రామాలు కలిపే ఈ ప్రధాన రహదారి గత పదేళ్ళుగా పాడైపోయి అధ్వానంగా తయారయింది. పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ ఉండేది. గత టిడిపి హయంలో తరవాత వైసిపి హయంలో ఉన్న ప్రజా ప్రతినిధులకు ఈ సమస్యను స్థానికులు విన్నవించారు. నిధులు మంజూరయ్యాయి. రహదారి నిర్మాణం చేపడతామని హామీలు ఇచ్చారు తప్ప అవి అమలకు నోచుకోలేదు. అనంతరం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సాగిపాడు నుండి తొక్కిరెడ్డిగూడెం గ్రామం వరకు రాగానే నిర్మాణాన్ని యుద్ధ ప్రాతి ప్రతికిన నిర్మాణం పూర్తి చేశారు. అయితే తొక్కిరెడ్డిగూడెం గ్రామ శివారు నుండి గోపాలపురం వరకు రోడ్డు నిర్మాణం చేయలేదు. ఈ రహదారి మొత్తం గోతులతో నిండిపోయింది. గతంలో ఈ రహదారి వెంబడి నిడదవోలు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు డిపోలకు చెందిన బస్సులు రాకపోకలు సాగించేవి. గోతులమయమైన రోడ్డు పుణ్యమా అంటూ బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి పనులు పూర్తిగా జరిగితే మళ్లీ బస్సు సౌకర్యం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజానీకం భావించారు. అయితే అసంపూర్తిగా రహదారి నిర్మాణం పనులు జరగడంతో ఈ ప్రాంతం వాసుల సమస్య సమస్యగానే మిగిలిపోయింది. అయితే ఇటీవల రహదారిపై చెరుకు ట్రాక్టర్లు, లారీలు వంటివి రాకపోకలు సాగిస్తున్నాయి. రహదారి గోతులమయం కావడం గా ఏ సమయంలో ఏ ప్రమాదం చోటు చేసుకుంటాదా అని వాహనదారులు భయభ్రాంతిని పెట్టడం చేస్తున్నారు. అయితే సమస్యను స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు దృష్టికి ఆయగ్రాములు ప్రజలు తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన నిధులు మంజూరు చేయించడంతో ప్రస్తుతం గోతులు పుచ్చే కార్యక్రమం చేస్తున్నారు. అయితే సుమారు మూడు కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ రహదారి నిర్మాణాన్ని చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా



చేయాలని పలువురు కోరుతున్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకే హైందవ సభ...



ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 5.** హిందూ ధర్మ పరిరక్షణకే విశ్వహిందూ పరిషత్ నిర్వహించే హైందవ శంఖారావం అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపేర్కొన్నారు. గన్నవరం సమీపన కేసరపల్లి లో ఆదివారం ఆధ్వర్యంలో నిర్వహించిన హైందవ శంఖారావానికి హైందవులతో బయలుదేరిన 80 బస్సులకు ఎమ్మెల్యే జండా ఊపి బయలుదేరదీశారు. ఆయన మాట్లాడుతూ హిందూమతొద్దరణతో పాటు,

ప్రభుత్వాల చేతుల్లో ఉండిపోయిన హిందు ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కావాలని, హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులపై ఉందన్నారు. ఒక తాటిపై కొచ్చి హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ఈ విశ్వానికి ఈ భారతదేశం విశ్వ గురువుగా అవతరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హిందూ దేవాలయాలలో ఉద్యోగాలు చేస్తున్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలంటూ హైందవ ధర్మం డిమాండ్ చేస్తుందన్నారు. అనపర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుంచి సుమారు 80 బస్సులలో హిందూ



బంధువులందరూ హైందవ సభకు తరలి వెళ్లారన్నారు. నాలుగు మండలాల నుంచి సమీకరించిన బస్సులను సుభద్రమ్మపేట వద్ద రామకృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సు యాత్రలో నాలుగు మండలాల్లోని హిందూ సోదరులు, బిజెపి కి చెందిన ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## హైందవ శంకారావాన్ని విజయవంతం చేయాలి-ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 5:**విజయవాడ కేసరపల్లిలో జరిగే హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నల్లజర్ల మండలం నుండి బహిరంగ సభకు వెళ్లే బస్సులను ఎమ్మెల్యే ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమావేశానికి హాజరు అయ్యే ప్రతి ఒక్కరూ క్షేమంగా వెళ్లి సురక్షితంగా తిరిగిరావాలని అన్నారు. అలాగే యర్నగూడెం నుండి వెళ్లే దేవరపల్లి మండలానికి చెందిన బస్సులను సద్గురు గీత ఆశ్రమం పీఠాధిపతి శ్రీ సత్య నందగిరి స్వామీజీ , ఆత్మానంద స్వామీజీ, భోపాలపట్నం శ్రీ రామ ఆశ్రమం రామదాసి మాతాజీ శ్రీ కృష్ణ నందగిరి లు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కన్వీనర్ బలుసు సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ ముత్యాల గంగాధర్ రావు, ఆధ్యాత్మికవేతలు, భక్తులు, చెల్లి సత్యనారాయణ, శివ నాగరాజు, వల్లూరి సత్తిపండు, పోలవరం మాధవరం తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి భారీగా తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 5:** విజయవాడ లో నిర్వహించనున్న మహాసభకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో నుంచి వేలాదిగా బిజెపి శ్రేణులు తరలి వెళ్లాయి. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు నుంచి ఆదివారం ఉదయం ఐదు గంటలకు మినర్వా కళాశాల సమీపంలో హైందవ శంఖారావ సభకు తరలి వెళ్లే బస్సులకు కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు రామ్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి శ్రేణులు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి జన సమీకరణ చేసి హైందవ శంఖారావ సభ కు తరలి వెళ్లే బస్సులకు ఉమ్మిడి వెంకట్రావు తో పాటు ఏలేశ్వరంమండల బిజెపి అధ్యక్షుడు పూటా వీరబాబు, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు చిట్రా పాపారావు, జాగృతి కమిటీ సభ్యురాలు ఈర్ల దేవి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కించు జోగురాజు మండల ప్రధాన కార్యదర్శి ఎనుముల రాజా, నానిపల్లి శ్రీనివాస్, జె.నాగేంద్ర, నక్క ప్రకాష్, కోళ్ల రమేష్, శెట్టి గణేష్, ఎమ్. మల్లయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. తొలుత
ఈ సందర్భంగా వెయ్యి మంది హైందవ శంఖారావం కార్యకర్తలకు అల్పాహారం తాగునీటి సౌకర్యం ఉమ్మడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.



## మద్యం మత్తులో సోదరుడిపై దాడి.



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి5:**. అడ్డతీగల మండలం మట్లపాడు గ్రామపంచాయతీలో గల బడద్దం అనే గ్రామంలో దారుణం,వివరాల్లోకి వెళితే చదల. రమణారెడ్డి అనే వ్యక్తి వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు, ఈ నేపథ్యంలో భూమి తగాదాల విషయంలో రమణారెడ్డి ,సోదరుడైన చెదల. బాలు రెడ్డి మధ్య ఘర్షణ జరగడంతో, మద్యం మైకంలో ఉన్న చెదల. రమణారెడ్డి తన అన్నపై విచక్షణ రహితంగా ,కోడి కత్తితో గాయపరిచి బండరాయితో ముఖముపై కొట్టడంజరిగినది, ఈ క్రమంలో వదిన అయినా చెదల. రవణమ్మ ఘర్షణ మధ్యలో అడ్డు రాగా, ఆమెపై కూడా దాడి జరిపి తీవ్రంగా గాయపరిచినాడు. తరువాత తానే స్వయంగా అడ్డతీగల పోలీస్ స్టేషన్ వచ్చి జరిగిన విషయం పోలీసువారికి చెప్పి లొంగిపోయాడు, ఈ తరుణంలో అడ్డతీగల పోలీసు వారు సంఘటన స్థలానికి అంబులెన్స్ తో బయలుదేరి వెళ్లి, గాయపడిన వారిని హుటా హుటిన గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. అడ్డతీగల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హాస్పిటల్ వారిని వివరణ కోరగా, ముఖంపై మరియు శరీరం పైఎక్కువగా గాయాలు కావడం వలన అధిక రక్త పోవడం వల్ల మరియు గాయాలు కావడంతో, ఇరువురికి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేసారు.చెదల.రమణారెడ్డి మద్యానికి బానిసై, తరచూ గ్రామంలో గొడవలు పడతాడని, తను వెంట కోడి కత్తులు పట్టుకుని తిరుగుతాడని, ఎవరైనా సరే తన మాటకు అడ్డువస్తే తాను మెంటల్ సర్టిఫికెట్ కలవాడునని ,తాను ఏమి చేసినా చెల్లుతుందని చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులకు చెప్పి, భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. సంబంధిత అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి, ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం... సిఐ .విద్యాసాగర్,ఎస్ఐ .సురేంద్ర.





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి05:**అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ.విద్యాసాగర్,ఎస్ఐ .సురేంద్ర ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని అవగాహన కల్పిస్తూ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేని ప్రయాణం ఎంత ప్రమాదకరమో అవగాహన కల్పించి హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే మొదటిసారి ఫైన్ విధించడం జరుగుతుందని, రెండవసారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని రాత్రిపూట ప్రయాణం చేసేటప్పుడు ఎవరిపైన అనుమానంగా కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని పోలీసు వారికి సహకరించాలని ఆటో డ్రైవర్లను ఆదేశించారు.


# వెంటాడుతోన్న యూరియా కొరత




**సీతానగరం, పెన్ పవర్, జనవరి:5:**సీతానగరం మండలంలోని యురియా అందక రైతుల్లో ఆందోళన నెలకొంది. రైతు సేవా కేంద్రాల్లో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. కొందరు డీలర్లు కృత్రిక కొరత సృష్టించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా కొంత మంది వ్యాపారులు ధరలు ఇష్టానుసారంగా పెంచేసి అమ్ముతుండటంతో రైతులకు ఆవేదన తప్పడం లేదు. ప్రభుత్వాలు మారినా, రైతు సేవా కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటైనా రైతులకు సమస్యలు మాత్రం తప్పడం లేదు. ప్రస్తుతం రబీలో సీజన్ లో వరి పంట సాగు చేసే రైతులకు ఎరువుల కొరత ముఖ్యంగా యూరియా కోసం నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎరువుల కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలిచే రైతులకు రైతు సేవా కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి అవసరమైన ఎరువులు గ్రామాలకు చేరవేస్తామని అని ప్రకటించిన ప్రభుత్వం అమలులో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందినట్లు తెలుస్తోంది. రైతు సేవా కేంద్రాలకు రైతులు ఆధార్, పట్టాదారు పాసు పుస్తకంతో ఎరువులు అందుబాటులో ఉన్న సందర్భంలో మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుంది. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు కావాలంటే ప్రయివేటు దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తుంది. యూరియా కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. యూరియా నిలువ వచ్చిన రోజు సాయంత్రంలోపు పూర్తిగా అయిపోతుంది. తిరిగి నిలువ రావడానికి 15 రోజుల సమయం వేచి ఉండాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఒక్కొక్క రైతు సేవా కేంద్రం పరిధిలో యూరియా అందుబాటులో లేకపోవడంతో ఎరువుల దుకాణాల్లో కూడా యూరియా కొరత కొట్టొచ్చినట్లు కనిపిసుంది. ముఖ్యంగా సీతానగరం మండలంలోని వ్యాపారులు కృత్రిమ కోరత చూపిస్తున్నట్లు తెలుస్తుంది. రైతులకు అవసరం లేకపోయిన దుకాణాల వారు సూచించిన ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇవ్వడం, యూరియాను అధిక ధరకు అమ్మకాలు చేపట్టడం చేస్తున్నారు. రబీసీజన్‌లో ఎకరాకు 2 బస్తాలు యూరియాను వినియోగించినప్పటికీ రెండు లక్షల బస్తాల యూరియా అవసరం ఉంటుందిరబీ సీజన్‌లో ఇప్పటికే 10 వేల ఎకరాలకు పైగా ఏ దుకాణంలో కూడా 10 రోజుల నుంచి యూరియా అందుబాటులో లేనట్లు కొరత లేనట్లుగా చూపిస్తున్నారు. ప్రస్తుతం యూరియా కొరత రైతులను వెంటా డుతోంది. అధికారులు మాత్రం యూరియా కొరత లేనట్లు ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా రైతులకు తిప్పలు తప్పడం లేదని తేట తెల్లమవుతుంది. యూరియా కొరతపై రైతులు మాత్రం చేసేది ఏమీ లేక ఇతర ఎరువులతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనాఉన్నతాధికారులు స్పందించి వరి పంట సాగుచేసే రైతులకు యూరియా కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుబాటులో ఉంచాలి ప్రస్తుత రబీ సీజన్‌లో వ్యవసాయ సహకార సంఘాల్లోయూరియా కోసం వెళ్ళినప్పుడు అందుబాటులో ఉండడం లేదు.ప్రయివేట్ దుకాణాల్లో అన్ని రకాల ఎరువులు కొనుగోలు చేస్తేనే యూరియాను ఇస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలి. ప్రయివేట్ దుకాణాల్లో రైతుల కోరిన వెంటనే యూరియాను అందించేలా ఆదేశాలు జారీ చేయాలి లేదు ప్రయివేట్ దుకాణాల్లో యూరియా నిలువ లేదంటున్నారు. అన్ని రకాల ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు మాత్రం యూరియానుఅందిస్తున్నారు. కేవలం యూరియా కోసమే దుకాణాలకు వెళితే లేదని వెనుకకు పంపుతున్నారు,ఉన్నతాధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వేదఘోషతో పులకించిన అనపర్తి..



**అనపర్తి పెన్ పవర్ జనవరి 5 :**అనపర్తి శ్రీ శారదా సంగీత కళా సమితి వారి 26వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల ఘనంగా జరుగుతున్నాయి. కార్యక్రమాలలో నిర్వహించుకొనే శ్రీ ఉమా రామలింగేశ్వర వేద శాస్త్ర పరిషత్ 32వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ వేద పండితులచే చతుర్వేద పారాయణం జరిగినది. ఈరోజు మధ్యాహ్నం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో జరిగినది. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదములకు సంబంధించిన పండితులు నాలుగు వేదములను లోక కళ్యాణార్థం వేద పారాయణం చేశారు. విచ్చేసిన భక్తులందరికీ వేదోక్త ఆశీర్వచనములను అందజేశారు. ఈ కార్యక్రమం నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకట రామారెడ్డి సోదరులు సౌజన్యంతో ఏర్పాటు చేశారు. వేదగోష్టిలో తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన వేదపండితుల సభకు బ్రహ్మశ్రీ ఉప్పులూరి సత్యనారాయణ అవధాని అధ్యక్షతన వేద పండితులు చేసిన నాలుగు వేదాల పఠనం, వేదఘోషతో పునీతం చేసారు. శ్రోతలను పులకింప చేసారు. ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, సమితి సభ్యులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ ఫణి కుమార్, వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, పాలి ఆంజనేయులు, వెంకట రమణ, అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

## గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్...

- రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.





**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి5:**దేవీపట్నం మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయానికి ఆదివారం కావడంతో రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారని గండి పోచమ్మ అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష్మీ కుమార్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్ని రాయుడు, తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సీఈవో వి.వి.వి.ఎస్ లక్ష్మణరావు వచ్చారని వారికి ఆలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికి వీరికి అమ్మవారి చిత్రపటాలను అందజేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# గడప దాటరు.. పరిశ్రమను గుర్తించరు






**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఇ) ఏర్పాటుకు అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయి. పరిశ్రమల స్థాపనకు కేంద్రం పలు రాయితీలు అందిస్తోంది. గత ప్రభుత్వం పరిశ్రమలను పూర్తిగా విస్మరించింది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళింది.. ఈ నేపథ్యంలో ఎం ఎస్ ఎం ఇ లను గుర్తించేందుకు ప్రపంచ బ్యాంకు సహకారంతో రైజింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎం ఎస్ ఎం ఇ పర్ఫామెన్స్ (ర్యాంప్) పేరుతో సర్వేకు కేంద్రం ఆదేశించింది. జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, సర్వే చేయాల్సిన గ్రామ, వార్డు, సచివాలయం ఉద్యోగులు కార్యాలయాలకే పరిమితం కావడంతో పురోగతి కానరావడం లేదు. ఈ ప్రక్రియ సకాలంలో పూర్తి కాకపోతే ప్రోత్సాహకాలకు వస్తుంది.**

### -జిల్లాలో ముందుకు సాగని ర్యాంపు సర్వే
### -సచివాలయ ఉద్యోగుల అలసత్వం

**ఏలూరు జనవరి 5( పెన్ పవర్):** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు తమ క్లస్టర్ పరిధిలోని ఎం ఎస్ ఎం ఇ లు, ట్రేడ్ లైసెన్స్ కలిగిన వారి వివరాలు యాప్ లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. నవంబర్ 9న మొదలైన ఈ ప్రక్రియ ఫిబ్రవరి 2వ తేదీ వరకు కొనసాగనుంది. గత 36 రోజులుగా జిల్లాలో పలు మండలాల్లో పదిమంది ఉద్యోగులు ఇప్పటివరకు ఒక్క యూనిట్ ని కూడా సర్వే చేయకపోవడం గమనార్హం. ఏలూరు మండలంలో పదిమంది, దెందులూరు మండలంలో 15 మంది, పెదవేగి మండలంలో 11 మంది, పెదపాడు మండలంలో 8 మంది, భీమడోలు మండలంలో 14 మంది, ద్వారకాతిరుమల మండలంలో 16 మంది, లింగపాలెం మండలంలో 12 మంది సచివాలయ ఉద్యోగులు ఒక్క పరిశ్రమను సర్వే చేయలేదు. దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం సర్వే 0 గా ఉంది. రోజుకు 6 వేల మంది ఉద్యోగులు విధులకు హాజరవుతుండగా సర్వే మాత్రం అధ్వానంగా ఉంది.

**ఐదేళ్లుగా అందని ప్రోత్సాహం:**

నాలుగేళ్ల కిందట కరోనా మహమ్మారి అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. వీటి సంఖ్య ఏలూరు జిల్లాలో 450 వరకు ఉంది. నిలదొక్కుకునేందుకు వైకాపా ప్రభుత్వం ఎలాంటి రాయితీలు ఇవ్వలేదు. నిర్వహణ భారంతో రెండువేల కు పైగా పరిశ్రమలు మూతపడ్డాయి. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, గ్రామీణ ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్సులు కలిగిన కుటీర పరిశ్రమలు, తిరు వ్యాపారాలు మండల కేంద్రాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లో కిరాణా దుకాణాలు మొదలు అన్ని రకాల వ్యాపారాలకు సంబంధించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 4 లక్షల వరకు ఉంటాయని అంచనా. జిల్లాలో 1500 పరిశ్రమల వివరాలు ఉద్యమ్ పోర్టల్ లో నమోదైనట్లు ర్యాంప్ సర్వేలో తేలింది.

## చెట్లను నరికి తరలించుకుపోతున్న అక్రమార్కులు






**గోకవరం, పెన్ పవర్,జనవరి 05 :** మండలంలో చెట్ల నరికివేత యధేచ్ఛగా కొనసాగుతోంది.ప్రభుత్వ, ప్రయివేటు ఖాళీ స్థలాలు, చెరువు,కాలువగట్లపైనున్న చెట్లను అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా నరికి బొలేరోలలోను,వ్యాన్లలోను తరలించుకుపోతున్నారు . ముఖ్యంగా పుష్కర పోలవరం కాలువ గట్లపైనున్న తెల్లతుమ్మ ఇతర జాతుల చెట్లను అక్రమార్కులు పట్టపగలే నరికి తరలించుకుపోతున్నారు.ఈ కాలువల గట్ల వెంబడి అడుగడుక్కీ తరలించుకు పోవడానికి సిద్ధంగా ఉన్న నరికివేసిన కలప దర్శనమిస్తుంది.చెట్ల నరికివేత,అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు.క్రిందిస్థాయి సిబ్బందికి మామూళ్లు ముట్టజెప్పి కలపను తరలించుకుపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న చెట్ల నరికివేత, అక్రమ రవాణాను సంబంధిత అధికారులు అడ్డుకోవాలని వారు కోరుతున్నారు.

## స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పణ




**అన్నవరం, పెన్ పవర్, జనవరి 5 :** అనంతలక్ష్మి సత్యవతి దేవి సమేతుడైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారికి భోగి సంక్రాంతి కనుమ సందర్భంగా దాత పట్టు వస్త్రములు సమర్పించారు. విశాఖపట్నం కు చెందిన శ్రీరామ్ తేజ్ దంపతులు ఆదివారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కార్యాలయంలో పట్టు వస్త్రాలను ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో కార్యనిర్వహణ అధికారి సుబ్బారావుకు అందజేశారు. సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో ఆలయానికి అశేషమైన భక్తజనం రానున్న సందర్భంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు అలంకరించాలని దాత శ్రీరామ్ తేజ్ కోరినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినం సమయంలో దాతలు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ దాతలను అభినందించారు.

# మ్యాజిక్ ఫ్యామిలీ సేవలు నిరూపమానం







- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె .లక్ష్మణ్, ఐ.వి, గోపి మూర్తులు

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 5:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలికి గ్రామానికి చెందిన ప్రముఖ మనస్తవవేత్త శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సేవలు నిరూపమానమని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.లక్ష్మణ్, గోపి మూర్తి, వై.వెంకటేశ్వరరావులు అన్నారు. ఆదివారం కాకినాడ పిఆర్ కాలేజ్ మైదానంలో యుటిఎఫ్ 50 వసంతాల వేడుక సందర్భంగా శ్యామ్ ఉపాధ్యాయుల కోసం ముద్రించిన సి ఎల్ పుస్తకాలను పిడిఎఫ్ ఎమ్మెల్సీకి అందజేశారు. ఈ సంధర్భంగా మ్యాజిక్ ఫ్యామిలీ విద్యా వ్యవస్థకు చేస్తున్న సేవలకు అభినందించారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మానవతా. రాంబాబు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 5.** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మానవత సమస్త సభ్యులు ఉన్నారని ఆ సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. మండలంలోని కోమటికుంట గ్రామానికి చెందిన పెనుబోయిన బాల గంగరాజు అనే ప్రమాదానికి గురి కావడంతో కాలు తీసివేశారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. విషయం తెలుసుకున్న మానవతా సభ్యులు బాధితులు వద్దకు వెళ్లి 7వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సత్య కృష్ణారెడ్డి కోశాధికారి గేడా జోగేంద్ర ప్రసాద్, సభ్యులు కుక్కల కీర్తి కుమార్, మెకానిక్ శేఖర్, కొయ్య నాగరాజు తదితరులు ఉన్నారు.

# కార్ ఎన్ షైన్ సంస్థ ఆధ్వర్యంలో టర్టుల్ వాక్స్ కార్ డీటెయిలింగ్ స్టూడియో ప్రారంభం





**కాకినాడ.పెన్ పవర్ జనవరి 5 :**లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసే కార్ల అందాన్ని మరింత పెంచేందుకు అమెరికాలో లీడింగ్ బ్రాండ్ టర్టుల్ వాక్స్ ప్రొడక్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని టర్టుల్ వాక్స్ నేషనల్ హెడ్ పైల సునీల్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ రామారావుపేటలో ముత్తా గోపాలకృష్ణ వారధి వద్ద కార్ ఎన్ షైన్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన టర్టుల్ వాక్స్ కార్ డీటెయిలింగ్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి సంస్థ కార్ ఎన్ షైన్ అధినేతలు నామన రమేష్, పైడా నిఖిల్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు ఘన స్వాగతం పలికారు. నామన రమేష్ అద్యక్షత వహించగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు ముఖ్యఅతిధిగాను, రాష్ట్ర సివిల్ సప్లైయిస్ ఛైర్మన్ తోట సుధీర్ విశిష్ట అతిధిగాను కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి గౌరవ అతిధిగా పాల్గొన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తోట సుధీర్, తుమ్మల బాబు, గ్రంధి బాజ్జీ, మల్లిపూడి వీరు, అతిధులు కలిసి బెలూన్లు గాలిలోకి విడిచిపెట్టి షోరూమ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు.అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి టర్టుల్ వాక్స్ ప్రొడక్ట్స్ ద్వారా ఆధునీకరించిన కార్లను అతిధులకు చూపించారు. ఆర్.ఒ. కార్ వాష్ సర్వీరింగ్ విభాగాన్ని తోట సుధీర్ రిబ్బన్ కత్తిరించి ప్రారం భించగా, కుడా చైర్మన్ తుమ్మల బాబు టర్టుల్ వాక్స్ ప్రొడక్ట్స్ విభాగాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, సివిల్ సప్లయిస్ స్టేట్ చైర్మన్ తోట సుదీర్, కుడా చైర్మన్ తుమ్మల బాబు, గ్రంధి బాజ్జీ, వైజాగ్ కార్ డెకార్స్ అధినేత వరబాబు పలువురు ప్రముఖ సంస్థల అధినేతలు నామన రమేష్, పైడా నిఖిల్ లను శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టర్టుల్ వాక్స్ నేషనల్ హెడ్ పైల సునీల్ కుమార్, సంస్థ అదినేత నామన రమేష్, పైడా నిఖిల్ మీడియాతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, రోటరీ పాస్ట్ గవర్నర్ టిక్కు, డా?ఎస్.వి.ఎస్.రావు, బాబీ రోటరీయన్లు నగర ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ ఆర్థో పెడిక్ విభాగం ఆధ్వర్యంలో ఎసిటాబులం ఫ్రాక్చర్ ఫిక్సేషన్ పై వర్క్ షాప్





**కాకినాడ.పెన్ పవర్ జనవరి 5 :**వైద్య శాస్త్రంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పేదలకు ఉన్నతమైన,అరుదైన శస్త్ర చికిత్సలు అందించి నడిచేందుకు అవకాశం లేని రోగుల ఎటువంటి ఊతం లేకుండా తమకాళ్లపై తాము నిలబడే విధంగా చేయాలనే సంకల్పంతో కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి విభాగాధిపతి డాక్టర్ ఎమ్.పి.ఆర్. విఠల్ చేపట్టిన అనేక అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతమై ఎందరో రోగుల జీవితాల్లో ఆత్మస్థైర్యం నింపారు. తాజాగా మానవ శరీరంలో సహజ సిద్ధంగా నిర్మిత మైన ఎముకలు అమరికలో ఏర్పడిన లోపాలను ఆర్థిఫిషియల్ సర్జరీ తో సరిదిద్దేందుకు గాను ఎసిటాబులం ఫ్రాక్చర్ ఫిక్సేషన్ వర్క్ షాప్ ను నిర్వహించి జూనియర్ వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి సూచనతో చేపట్టిన ఈ ఒక్క రోజు సెమినార్ ఆసుపత్రి డిప్యుటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, రంగరాయ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎసిటాబుల్ శస్త్ర చికిత్స విధానం ద్వారా విరిగిన ఎముకను తిరిగి చలనంలోకి తేవడం లో ప్రధాన పాత్ర పోషిస్తుందని శస్త్ర చికిత్స నిపుణులు తమ సందేశంలో తెలిపారు. ఈ ఆధునిక శస్త్ర చికిత్స ద్వారా లభించిన పురోగతి, ఆధునిక పద్ధతులు సాంకేతిక అంశాల పై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్య నిపుణులు జిజిహెచ్ ఆర్థో పెడిక్ ప్రొఫెసర్లు డాక్టర్ ముఖర్జీ, పార్దసారధిల సమక్షంలో అవగాహన కల్పించారు. ఈ సెమినార్ లో మరో అరుదైన అంశంగా చెప్పుకోతగ్గ విషయం ఆర్థోపెడిక్ ఆపరేషన్ ధీయెటర్లో జరుగుతున్న శస్త్ర చికిత్సను డాక్టర్ సందీప్ పర్యవేక్షణలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎసిటా బ్యులం శస్త్ర చికిత్స పద్ధతులు పై అవగాహన కల్పిన్చారు. కృత్రిమ ఎముకల మీద పీ. జీ వైద్యులకు సీనియర్ ఆర్థో పెడిక్ వైద్యుల ఆధ్వర్యంలో హేండ్స్ ఆన్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెండు తెలుగు రాష్ట్రాల నుండీ ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్యులు డాక్టర్. వై నాగేశ్వరరావు,డాక్టర్ ఎస్. జగన్మోహన్ రావు,డాక్టర్ బి. ఎస్. ఎస్ వెంకటేశ్వర్లు,రేడియాలజిస్ట్ డాక్టర్ కె. వేంకట రమణ, డాక్టర్ ఎమ్. జె. నాయుడు, డాక్టర్ ఎమ్. ఆదిత్య కృష్ణ, డాక్టర్ అశోక్ రాజ , జిజి హెచ్ అనస్తిసీయా విభాగాధిపతి వైద్యులు డాక్టర్ విష్ణువర్ధన్, సిబ్బంది, ఆపరేషన్ ధీయేటర్ నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా నీటి పక్షుల గణనలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ విద్యార్థులు




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 5 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు ఆసియా నీటి పక్షుల గణన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో కోరింగ వన్యప్రాణుల అభయారణ్యం పరిసర ప్రాంతాలలో జనవరి 4,5 తేదీలలో ఆసియా నీటి పక్షుల గణన కార్యక్రమం జరిగింది.ఈ గణనలో ఆదిత్య డిగ్రీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ గణనలో అనేక రకాల వలస పక్షులను, ప్రత్యేక జాతులను చూసి నమోదు చేసుకున్నారు. జాబితాను ఫారెస్ట్ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఆర్ వరప్రసాద్ ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, రీసెర్చ్ సైంటిస్ట్ మహేష్ బాబు,
ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు
టి తేజేశ్వరరావు, గౌరీ ప్రియ, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వేళ్ళచింతలగూడెంలో హోరా హోరీగా క్రికెట్ పోటీలు



**పెన్ పవర్,గోపాలపురం, జనవరి 5:**వేళ్ళ చింతలగూడెం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. ఈ పోటీలు మధురంగా ఫౌండేషన్, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సహకారంతో సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అయితే ఆదివారం ఉదయం పెన్విరి జట్టు కడియం 11 జట్టు తలబడ్డాయి. పెన్వీర్ జట్టు 14.2 ఓవర్లలో ఆల్ అవుట్ అయి 88 పరుగులు చేశారు. కడియం 11 జట్టు 10.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 89 పరుగులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. అలాగే మధ్యాహ్నం నుండి జంగారెడ్డిగూడెం ఫ్రెండ్స్ 11 జట్టుకు పవన్ గోపాలపురం జట్టు కు పోటీ జరిగింది. జంగారెడ్డిగూడెం జట్టు 16 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. గోపాలపురం జట్టు 14 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి కేవలం 41 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలయ్యింది. అలాగే శనివారం వెస్ట్ గోదావరి లయన్స్ వేళ్ళచింతలగూడెం బుల్స్ 1 పోటీ పడగా వెస్ట్ గోదావరి లయన్స్ 50 పరుగులు తేడాతో విజయం సాధించారు. అలాగే మరో మ్యాచ్ గోపి ఫ్రెండ్స్ లెవెల్ వేళ్ళచింతలగూడెం బుల్స్ టు పోటీ పడగా గోపి ఫ్రెండ్స్ 116 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ పోటీలు గోపాలకృష్ణ, కొర్లపాటి రాజా ల పర్యవేక్షణలో పలువురు క్రీడాకారుల మధ్య జరుగుతున్నాయి.

# విజయవాడ హైందవ శంఖారావానికి తరలి వెళ్లిన హైందవ సైన్యం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 5:** విజయవాడలో నిర్వహించ తలపెట్టిన హైందవ శంఖారావ సభకు హైందవ సైన్యం ఆదివారం ఉదయం తరలి వెళ్లారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో వాహన ప్రముఖ్ కానూరు లచ్చబాబు , సంఘ్ మండల అధ్యక్షులు ఏనుగు సుబ్రహ్మణ్యం ఆద్వర్యం లో 500 మంది జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీ గా బయలుదేరారు. హైందవ శంఖారావానికి ర్యాలీగా బయలుదేరిన వాహనాలకు బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్,తోట వీర మహేశ్వరరావు,తోట రాఘవరావు,శ్రీ చిద్గగనానంద గీత ఆశ్రమం పీఠాధిపతి మహేష్ స్వామి,కురాకుల రాజా,పల్లా సుధాకర్ లతోపాటు హైందవ సైన్యం తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# వైభవంగా శ్రీనివాస కళ్యాణం





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 05:**మండల కేంద్రమైన ఆలమూరులో ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు ఆధ్వర్యంలో శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం 200 మంది దంపతులతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి విగ్రహాలతో శ్రీ జనార్ధన స్వామివారి ఆలయం వద్ద నుంచి పాపయ్య నగర్ లో ఏర్పాటుచేసిన కళ్యాణ వేదిక వరకు మేళతాళాలతో, బాలికల కోలాట నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ బాణాసంచా కాల్చుతూ గ్రామోత్సవం నిర్వహించారు. ఆలమూరులోని పాపారావు నివాసం వద్ద స్వామి వారికి పాపారావు కుటుంబ సభ్యులు హారతులు ఇచ్చారు. కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఇతర పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్చారణలు, వేద పారాయణాలు, మంగళ వాయిద్యాలు నడుమ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కె.వి సత్యనారాయణ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం గ్రామ శ్రేయస్సు కోరుతూ ఇటువంటి మహత్తర కార్యక్రమం నిర్వహించిన పాపారావు కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఇటువంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో పాడిపంట సుభిక్షంగా ఉంటాయని ఆయన అన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు మండలం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కోలాహలంగా రంగవల్లుల పోటీలు.





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 05:**ప్రతి ఏటా మకర సంక్రాంతికి ఎంతో వైభవంగా జరిగే ఆలమూరు అయ్యప్ప స్వామి వారి మకర జ్యోతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగంలో పోటీపడి అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు.గృహిణులతో పాటు చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. అనంతరం వాటన్నిటినీ పరిశీలించి నిర్వాహకులు విజేతలను ప్రకటించారు. సీనియర్స్ విభాగంలో మూలస్థానానికి చెందిన దుర్గ ప్రథమ స్థానాన్ని, నేలటూరుకు చెందిన విజయభారతి ద్వితీయ స్థానాన్ని ఆలమూరుకు చెందిన యు లక్ష్మీలావణ్య, టి.విద్యా భాను తృతీయ స్థానాన్ని సాధించారు. జూనియర్స్ విభాగంలో ఆలమూరుకు చెందిన పి.దుర్గ ప్రథమ స్థానం, రాజమహేంద్రవరానికి చెందిన యు జాహ్నవి ద్వితీయ స్థానాన్ని ఆలమూరుకు చెందిన వెంకటలక్ష్మి తృతీయ స్థానాన్ని సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఎం స్వామి, గ్రామ పెద్దలు, మహిళలు భక్త బృందం పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించండి : రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 5:** మండల కేంద్రమైన ఆత్రేయపురం సెంటర్ లో ఆదివారం ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము తో కలిసి రూరల్ సీఐ సిహెచ్. విద్యాసాగర్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడపాలని, హెల్మెట్ పెట్టుకోని ఎడల ప్రమాదం జరిగితే ప్రాణాలకే ప్రమాదం అని సూచించారు. హెల్మెట్ పెట్టుకుని వాహనం నడపడం ద్వారా మీ ప్రాణానికి సురక్షితమని మీ మీద ఆధారపడి మీ కుటుంబాలు కూడా సురక్షితంగా ఉంటారని సూచించారు.

# అనాధ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలి

జిల్లా మూడవ అదనపు జడ్జి కమలాదేవి



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 5 :**కాకినాడ గ్రామీణ మండలం వలసపాకల గ్రామం గల జీవన స్ఫూర్తి చిల్డ్రన్ హోమ్ ను ఆదివారం జిల్లా మూడవ అదనపు జడ్జి కమలాదేవి నేతృత్వంలో న్యాయమూర్తుల బృందం సందర్శించారు.చిల్డ్రన్ హోమ్ లో ఉన్న చిన్నారులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పండ్లు, కేక్ లను పంపిణి చేశారు.అదేవిధంగా ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు చిల్డ్రన్ హోమ్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మూడవ అదనపు జడ్జ్ కమలాదేవి మాట్లాడుతూ అనాథ పిల్లలను ఆదుకోవాలనే సదుద్దేశంతో 16 మంది న్యాయమూర్తులతో కలిసి వాకలపూడి వద్ద ఉన్న జీవన్ స్ఫూర్తి చిల్డ్రన్ హోమ్ ను సందర్శించడం జరిగిందన్నారు. నూతన సంవత్సరంలో తల్లిదండ్రులు ఎవరూ లేని అనాథ పిల్లల అవసరాలను, సమస్యలను తెలుసుకుని వారికి సహాయపడటం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. అనాథ పిల్లల అవసరాలను గుర్తించి సరైన తోడ్పటును అందించడం ద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు గొప్ప అవకాశం కలుగుతుందని ఆమే తెలిపారు. మానవసేవే- మాధవసేవగా భావించి పండుగల సందర్భాల్లో విందులు, వినోదాలు నిర్వహించుకుంటూ ధనాన్ని ఎక్కువగా వృధా చేయకుండా అవసరతలో ఉన్న అనాథ పిల్లలకు అండగా నిలిచి వారి జీవితాలతో వెలుగులు నింపేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని ఈ సందర్భంగా జిల్లా మూడవ అదనపు జడ్జి కమాల దేవి కోరారు.జిల్లాకు చెందిన 16 మంది న్యాయమూర్తులు తమ చిల్డ్రన్ హోమ్ ను సందర్శించి, వారికి అవసరమైన నిత్యవసరకులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని జీవన్ స్ఫూర్తి చిల్డ్రన్ హోమ్ ప్రతినిధి సత్యవేణి న్యాయమూర్తుల బృందానికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలియజేశారు.

# 3 నెలల్లో తీసుకునే అప్పుల్లో తెలుగు ప్రభుత్వాల లెక్కేంది?



**హైదరాబాద్ పెన్ పవర్:** జనవరి నుంచి మార్చివరకు రానున్న మూడు నెలల్లో దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలు బహిరంగ మార్కెట్ నుంచి తీసుకునే అప్పుల లెక్క ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అంతకంతకూ అప్పులు తీసుకోవటం అలవాటుగామారిన రాష్ట్రాలు.. సంక్షేమ పథకాల కోసంభారీగా ఖర్చులు చేస్తున్నాయి. మార్చితో 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. రానున్న మూడు నెలల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి తీసుకునే రుణాలు రూ.4.73 లక్షల కోట్లు కావటం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాల్ని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అన్ని రాష్ట్రాలు కలిపి జనవరిలో రూ.1.47 లక్షల కోట్లు.. ఫిబ్రవరిలో 1.51 లక్షల కోట్లు.. మార్చిలో రూ.1.74 లక్షల కోట్లను అప్పుగా తీసుకోన్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల అప్పుల లెక్కేమిటంటే.. ఏపీతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం భారీగా అప్పులు తీసుకోనుంది. రానున్న మూడు నెలల్లో తెలంగాణ రూ.30వేల కోట్లు తీసుకోనుండగా.. ఏపీ రూ.11 వేల కోట్ల మేర అప్పు చేయనున్నాయి. తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే జనవరి.. ఫిబ్రవరి.. మార్చి నెలల్లో ప్రతి నెలా రూ.10వేల కోట్ల చొప్పున అప్పు తీసుకోనున్నారు. ఏపీ సైతం జనవరిలో రూ.4వేల కోట్లు.. ఫిబ్రవరిలో రూ.5వేల కోట్లు.. మార్చిలో రూ.4వేలకోట్లు తీసుకున్నట్లుగా ఆర్ బీఐ షెడ్యూల్ ను విడుదల చేసింది.

ఈ మూడు నెలలకు 12 వారాల్లో ఏ వారం ఏ రాష్ట్రం ఎంత అప్పు తీసుకునే జాబితాను విడుదల చేసింది. అందులో తెలంగాణ ప్రతి వారం అప్పు చేసేందుకు వీలుగా షెడ్యూల్ సిద్ధం చేసుకుంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం మొత్తం 12 వారాల్లో ఆరు వారాల్లోనే రుణాల్ని తీసుకోవాలని డిసైడ్ అయ్యింది. అంతకంతకూ పెరుగుతున్న అప్పులు భారంపై ప్రజల్లో అవగాహన పెరగటంతో పాటు.. వాటిని ప్రభుత్వాలు సమర్థంగా వినియోగిస్తున్నాయా? లేదా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

# రేవంత్ వారి రైతుభరోసా వచ్చేసింది.. కీలక అంశాలేమంటే?






**హైదరాబాద్ పెన్ పవర్:** రేవంత్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఒక అంశంపై తరచూ ఆసక్తికర చర్చ నడుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును రేవంత్ సర్కారు కంటిన్యూ చేస్తుందా? లేదా? అని. గత ప్రభుత్వం ఏకరానికి రూ.10వేలు చొప్పున ఇస్తే.. తమ పాలనలో ఎకరానికి రూ.12వేలు ఇస్తామని చెప్పిన రేవంత్.. తమ ప్రభుత్వ హయాంలో అలాంటి ప్రకటన ఏమీ చేయకపోవటంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. శనివారం ముగిసిన మంత్రివర్గ సమావేశం అనంతరం.. రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరానికి రూ.10వేలు ఇస్తే.. తమ ప్రజాపాలనలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2వేలు అదనంగా పెంచి అందరికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. భూములున్న వారికి రైతుభరోసా వస్తుందని.. భూములు లేని వారికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' ఇస్తామని వెల్లడించారు. తండాలు.. గూడెల్లోని వ్యవసాయ రైతుకుటుంబాలకు భూమి లేకపోవటం శాపమవుతుందని.. అలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు రేవంత్ రెడ్డి. తాను.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలకు వెళ్లినప్పుడు ఈ విషయాన్ని పలువురు తమ ద్రష్టికి తీసుకొచ్చినట్లు చెప్పిన సీఎం రేవంత్.. 'భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించాం. ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా నామకరణం చేస్తున్నాం" అని చెప్పారు. అదే సమయంలో తాము అందించే రైతు భరోసాకు పరిమితుల్ని చెప్పేశారు సీఎం రేవంత్.

రాళ్లురప్పలు.. కొండలు.. గుట్టలు.. స్థిరాస్తి వెంచర్లు.. రహదారులు.. నివాస.. పారిశ్రామిక.. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు.. నాలా మార్పిడి చేసినవి.. వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన.. వ్యవసాయయోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని ముఖ్యమంత్రి తేల్చేశారు. ఈ సమాచారాన్ని గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వివరిస్తారన్నారు.

రైతుల నుంచి ఎలాంటి దరఖాస్తుల అవసరం లేకుండానే రైతుభరోసాను చెల్లించాలని డిసైడ్ చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూమికే ఇవ్వాలన్న నిర్ణయం నేపథ్యంలో.. మళ్లీ దరఖాస్తు చేయాలా? అన్న సందేహానికి బదులు చెబుతూ.. ఆ అవసరం లేదని తేల్చారు.రెవెన్యూ రికార్డులు.. ధరణి లోపాల కారణంగా పరిశ్రమలకు.. స్థిరాస్తి భూములు.. ప్రభుత్వం సేకరించిన భూములకు రైతుబంధు ఇచ్చినట్లుగా చెప్పిన సీఎం.. రైతుభరోసాలో అలా జరగదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగానే రైతుభరోసా కోసం సాయాన్ని రూ.10వేల నుంచి రూ.12 వేలకు పెంచామని.. భూమిలేని పేదలకు రూ.12 వేలు ఇస్తున్నట్లుగా చెప్పుకొచ్చారు. ఆదాయ వనరులు పెంచటం.. పేదలకు పంచటమే తమ ప్రభుత్వ విధానంగా ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకోవటం గమనార్హం.

# పదేళ్ల మోడీ జమానాలో జరుగుతున్నదేంటి?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏడాదికి మూడుసార్లు నిర్వహించే పార్లమెంటు సమావేశాలకు సంబంధించి.. అంతకంతకూ తగ్గుతున్నచర్చల సారం ఆందోళనకు గురి చేస్తుందని చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పార్లమెంట్ కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉంది. గడిచిన రెండు దశాబ్దాలుగా ఆ తీరులో మార్పు వచ్చింది. గడిచిన పదేళ్లలో అయితే.. ఈ తీరులో మరింత తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. దీంతో.. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా అరుపులు.. కేకలు.. దూషణలు.. తోపులాటలే తప్పించి.. లోతైన చర్చలు.. చట్టాలుగా చేసే అంశాలపై వాదనలు లాంటివి అంతకంతకూ తగ్గుతున్న దుస్థితి. ఇందుకు 18వ లోక్ సభ శీతాకాల సమావేశాలే నిదర్శనంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాల్లో అత్యంత కీలకమైనది ప్రశ్నోత్తరాల సమయం. ఇది నానాటికి తగ్గిపోతోంది. ఇక్కడో విషయాన్ని ప్రస్తావించాలి. పార్లమెంట్ బిజినెస్ లో ఇతర అంశాల కోసం అదనపు గంటలు పని చేసే వెసులుబాటు ఉంటుంది కానీ ప్రశ్నోత్తరాలు వాయిదా పడితే ఆ టైంను పొడిగించరు. అందుకే.. ప్రశ్నోత్తరాల సమయాన్ని సభ్యులు నూటికి నూరు శాతం వినియోగించాల్సిన అవసరం ఉంది. బ్యాడ్ లక్ ఏమంటే.. ప్రశ్నోత్తరాల టైం తగ్గిపోతోంది. 16వ లోక్ సభలో ప్రశ్నోత్తరాల కోసం నిర్దేశించిన వ్యవధిలో కేవలం 77 శాతం.. అదే విధంగా రాజ్యసభలో 44 శాతమే వినియోగించటం చూస్తే.. విలువైన సమయం ఎలా వ్రధా అవుతుందన్న విషయం అర్థమవుతుంది. ప్రశ్నోత్తరాల టైంను కొత్తగా ఎన్నికైన సభ్యులు ఎక్కువగా వినియోగించుకుంటారు. ఇంత పెద్ద దేశంలో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలకు సంబందించిన ప్రశ్నలు వేసి వాటికి జవాబులు ఆశిస్తారు. ప్రశ్నోత్తరాల టైం రద్దు అయితే.. సభ్యులు తమకు ఉన్న విలువైన అవకాశాన్ని కోల్పోతారన్నది వాస్తవం.

మన పార్లమెంట్ వ్యవస్థలో.. నానాటికి చర్చలుజరిగే తీరు తగ్గుతుంది. దీన్ని అధికార పక్షం వారు ఒకలా.. విపక్షాలు మరోలా వ్యవహరిస్తున్నాయి. మొత్తంగా సభను సజావుగా జరిపే కన్నా.. తమ రాజకీయ బలాన్నిప్రదర్శించే వేదికలుగా పార్లమెంట్ ను మార్చేసుకోవటం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ఈ ధోరణి మోడీ అధికారంలో ఉన్న పదేళ్లలో మరింత ఎక్కువైందన్న విమర్శ ఉంది. తాజాగా ముగిసిన శీతాకాల సమావేశాల్నే తీసుకుంటే.. రాజ్యసభ ఛైర్మన్.. ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్ పై విపక్షం అవిశ్వాస తీరమానం ప్రవేశ పెట్టటానికి ఇచ్చిన నోటీసును డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించటంతోగందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో రాజ్యసభ వాయిదా పడింది. కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించారంటూ విపక్ష సభ్యులు గందరగోళాన్ని క్రియేట్ చేయటమే కాదు.. చివరకు అధికార.. విపక్షాల మధ్య తోపులాటలు.. ముష్టిఘాతాల వరకు వెళ్లటం చూస్తే.. పార్లమెంట్ సభలు ప్రజల సమస్యల మీద చర్చ జరగటానికా? అధికార.. విపక్షాల బలాన్ని ప్రదర్శించేందుకా అన్నది ప్రశ్నగా మారింది.సభను సజావుగా జరిపేందుకు అధికారపక్షం కాస్త తగ్గటం.. అదే సమయంలో విపక్షాలు హుందాగా వ్యవహరించటం తగ్గిపోయింది. దీంతో.. సభా సమయంలో అనూహ్య పరిణామాలకు వేదికగా మారుతోంది. నిజానికి శీతాకాల పార్లమెంట్ సమావేశాలకు భారీ ఎజెండానే సిద్ధం చేశారు. మొత్తం 16 బిల్లులు ప్రవేశ పెట్టి.. మెజార్టీ బిల్లుల్ని ఆమోదించాలని భావించారు. కానీ.. విమానయాన రంగానికి సంబంధించిన భారతీయ వాయుయాన్ విధేయక్ 2024 బిల్లు ఒక్కటి మాత్రమే ఉభయ సభల ఆమోదం పొందింది.

దేశ ఎన్నికల స్వరూపాన్ని మార్చేసే జమిలి ఎన్నికలకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టి దాన్ని జేపీసీకి పంపారు. దేశ ప్రయోజనాలకు అవసరమైన అంశాల విషయంలో సభ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉండగా.. కీలక అంశాలపైకూడా అధికార.. విపక్షాలు ఒక తాటి మీదకు రాలేని పరిస్థితి. ఈ విషయంలో అందరికి పెద్దన్నలా వ్యవహరించాల్సిన మోడీ.. ఆ పాత్రను పోషించే విషయంలో అడ్డంగా ఫెయిల్ అయ్యారన్న విమర్శ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే.. ఈ తీరు మారాలి. అందుకు ప్రభుత్వమే నడుం బిగించాలి. అందరిని కలుపుకుపోయేలా సంకేతాలు ఇవ్వటం.. పార్లమెంట్ లో సజావుగా చర్చలుజరగటానికి అవసరమైన కసరత్తు తెర వెనుక కూడా సమర్థంగా సాగాలి. లేదంటే.. విలువైన ప్రజాధనం వేస్టు కావటమే కాదు.. చర్చలు జరగకుండానే బిల్లులు కాస్తా చట్టాలుగా మారితే అది దేశ ప్రజలకే నష్టం కలిగిస్తుందన్న విషయాన్ని మర్చిపోకూడదు.

## కుంభమేళ సిత్రాలు: 32 ఏళ్లుగా స్నానం చేయలేదు.. తలపై బార్లీ సాగు



**హైదరాబాద్ పెన్ పవర్:** మహా కుంభమేళ కోసం దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాబాలు.. సాధువులు.. అఘోరాలు ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ కు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా కొందరు బాబాలు.. సాధువులు అమితంగా ఆకర్షిస్తుంటారు. అలాంటి ఇద్దరికి చెందిన విశేషాల్ని చూస్తే.. వీరిలో ఒక బాబా గత 32 ఏళ్లుగా స్నానమే చేయలేదు. మరో బాబా తల మీద ఏకంగా బార్లీని పండిస్తున్నారు. వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.32 ఏళ్లుగా స్నానం చేయని బాబా పేరు ఛోటూ బాబా. ఆయన అసలు పేరు గంగాపురి మహరాజ్. అసోంలోని కామాఖ్య పీఠానికి చెందిన ఆయన ఎత్తు కేవలం 3.8 అడుగులు మాత్రమే. ఆయన వయసు 57 ఏళ్లు. గడిచిన 32 ఏళ్లుగా ఆయన స్నానం చేయలేదు. తానో కోరిక కోరుకున్నానని.. అది తీరే వరకు స్నానం చేయకూడదని నిర్ణయించుకున్నట్లుగా చెప్పిన ఆయన.. తన కోరిక ఏమిటో మాత్రం వెల్లడించలేదు.ఆత్మ పరమాత్మతో అనుసంధానం అవుతుందని.. అందుకే తాను మహా కుంభమేళకు వచ్చినట్లుగా పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. సాధువుగా మారి గడిచిన ఐదేళ్లుగా తలపై బార్లీ సాగు చేస్తున్న ధాన్ వాలే బాబా సోషల్ మీడియాలో ప్రముఖంగా ఉంటారు. ఆయన తీరు భిన్నంగా ఉంటుంది. అందుకే ప్రయాగ్ రాజ్ లో ఆయన ప్రముఖంగా కనిపిస్తారు. ఆయన్ను అందరూ గుర్తిస్తారు. ఆయన అసలు పేరు అమర్ జీత్. కెమికల్స్ తో పండించిన ఆహార పదార్థాలతో మనుషుల అనారోగ్యం పాలవ్వుతన్నారని.. అందుకే ప్రకృతి సిద్ధమైన సాగు మీద అవగాహన కల్పించటం కోసం ఆయనీ విచిత్రమైన పని చేస్తుంటారు. తల మీద బార్లీ సాగు చేసే ఆయన.. పడుకునే విధానం ఎలా ఉంటుందన్న సందేహం పలువురికి వస్తుంది.

## ఉబర్ ఇండియాకు రూ.54వేల ఫైన్.. ఎందుకో తెలుసా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉబర్ ఇండియాకు వినియోగదారుల కోర్టు ఫైన్ షాకిచ్చింది. వినియోగదారులకు అందించాల్సిన సేవల్లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినందుకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ తరహాలో నిత్యం పలువురికి సమస్యలు ఎదురవుతున్నా.. చాలామంది పట్టించుకోరు. కానీ.. అందుకు భిన్నంగా ఒకరు మాత్రం ఈ ఇష్యూను సీరియస్ గా తీసుకున్నారు. దీనికి ఫలితంగా వినియోగదారుల కోర్టు ఫిర్యాదుదారుకు ఊరట కలిగించే ఆదేశాల్ని జారీ చేశారు. అసలేం జరిగిందంటే..సౌత్ ఢిల్లీకి చెందిన ఒక డాక్టర్ 2021 నవంబరు 29న ఇండోర్ వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నారు. ఉదయం 3.15 గంటలకు ఎయిర్ పోర్టు వెళ్లేందుకు ఉబర్ క్యాబ్ బుక్ చేసుకున్నారు. ఎంతసేపటికి క్యాబ్ రాకపోవటంతో డ్రైవర్ కు ఫోన్ చేశారు. కానీ.. డ్రైవర్ రియాక్టు కాలేదు. దీంతో ఉబర్ కస్టమర్ కేర్ కు కంప్లైంట్ చేసినా ఫలితం లేకపోయింది.దీంతో మరో క్యాబ్ బుక్ చేసుకొని ఎయిర్ పోర్టుకు చేరుకోగా.. అప్పటికే ఫ్లైట్ వెళ్లిపోయింది. దీంతో తనకు జరిగిన నష్టం గురించి వినియోగదారుల కోర్టులో కేసు వేశారు. దీనిపై విచారణ చేసిన కోర్టు.. ఉబర్ ఇండియాకు రూ.54 వేలు జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో ఫ్లైట్ టికెట్ కోసం పెట్టిన రూ.24 వేలు.. మానసిక క్షోభకు గురి చేసినందుకు రూ.30 వేలుచెల్లించాలని ఉబర్ ను ఆదేశించింది. ఈ తరహాలో క్యాబ్ ఆపరేటర్ల కారణంగా చేదు అనుభవాలు ఎదురైతే.. ఎవరికి వారు బాధపడే కన్నా వినియోగదారుల కోర్టును ఆశ్రయించటం మంచిది.

## చలికాలంలో ఎక్కువగా తలనొప్పి వస్తోందా.. ఈ టిప్స్ ఫాలో అయితే క్షణాల్లో రిలీఫ్ వస్తుంది..

**హైదరాబాద్ పెన్ పవర్:** చలికాలంలో తరచూ తలనొప్పి వస్తోందంటూ చాలామంది కంప్లైంట్ చేస్తూ ఉంటారు.. మైగ్రైన్, సైనస్ వంటి ప్రాబ్లమ్స్ ఉన్నోళ్లకు సహజంగానే చలికాలంలో సమస్య ఎక్కువవుతూ ఉంటుంది. మరోవైపు చలికాలంలో పొద్దున్నే లేవడానికి చాలామంది ఇష్టపడరు.. లేట్ గా లేద్దాం అనుకుంటారు కానీ.. పనుల వల్ల ఉదయాన్నే లేవాల్సి వస్తుంది. దీనివల్ల స్లీప్ ప్యాటర్న్స్ డిస్టర్బ్ అయ్యి తలనొప్పి వస్తుంది. ఈ సమస్య నుండి ఎలా బయటపడాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. అయితే.. కొన్ని టిప్స్ ఫాలో అవ్వడం వల్ల చలికాలంలో వచ్చే తలనొప్పి నుండి రిలీఫ్ పొందవచ్చు... అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**చలికాలంలో వచ్చే తలనొప్పిని దూరం చేసే చిట్కాలు:**

**హీటింగ్ ప్యాడ్ వాడటండి:**

హీటింగ్ ప్యాడ్స్ వాడటం వల్ల చలికాలంలో వచ్చే తలనొప్పి నుండి త్వరగా రిలీఫ్ పొందవచ్చు. చలి తలనొప్పి వచ్చినప్పుడు తలపై కొద్దిసేపు హీటింగ్ ప్యాడ్ పెట్టడం వల్ల త్వరగా రిలీఫ్ వస్తుంది.. అంతే కాకుండా మెడ, భుజాలపై హీటింగ్ ప్యాడ్ పెట్టుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

**మసాజ్ థెరపీ:**

చలి వల్ల వచ్చే తలనొప్పికి మసాజ్ థెరపీ మంచి రెమిడీ అని చెప్పచ్చు. తలనొప్పి వచ్చే ట్రిగర్ పాయింట్ దగ్గర మసాజ్ చేస్తే క్షణాల్లో నొప్పి మాయమై రిలీఫ్ వస్తుంది. మసాజ్ వల్ల తలనొప్పి మాత్రమే కాకుండా స్ట్రెస్ లెవెల్స్ కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

**బ్రీతింగ్ ఎక్సర్‌సైజెస్:**

తలనొప్పి నుండి బ్రీతింగ్ ఎక్సర్‌సైజెస్ మంచి ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే బ్రీతింగ్ ఎక్సర్‌సైజెస్ చేయడం అందరి వల్ల సాధ్యం అవ్వదు. కానీ.. బ్రీతింగ్ ఎక్సర్‌సైజెస్ వల్ల బాడీ మజిల్స్ రిలాక్స్ అయ్యి స్ట్రెస్ లెవెల్స్ కూడా తగ్గుతాయి. క్రమం తప్పకుండా బ్రీతింగ్ ఎక్సర్‌సైజెస్ చేయడం ద్వారా తలనొప్పి నుండి ఉపశమనం పొందొచ్చు.

**డైట్ లో మార్పులు:**

చలికాలంలో తలనొప్పికి కారణమయ్యే కెఫైన్ వంటి పదార్థాలను డైట్ నుండి తీసేయడం మంచిది. ఎక్కువ కెఫైన్ ఉన్న పదార్థాలను తీసుకోవడం వల్ల బాడీ త్వరగా డిహైడ్రేట్ అయ్యి తలనొప్పికి దారి తీస్తుంది. చలికాలంలో తరచూ తలనొప్పి రాకుండా ఉండాలంటే నీరు ఎక్కువగా తాగాలి.. ఎక్కువగా నీరు తాగటం వల్ల శరీరంలోని టాక్సిన్స్ అన్ని బయటకు పోయి తలనొప్పి వచ్చే ఛాన్స్ ని తగ్గిస్తుంది.

**డాక్టర్ ని సంప్రదించండి:**

పైన తెలిపిన టిప్స్ ఫాలో అయినప్పటికీ తలనొప్పి తగ్గకపోతే డాక్టర్ ని సంప్రదించటం మంచిది. డాక్టర్ తలనొప్పికి గల కారణాన్ని అనలైజ్ చేసి దానికి తగ్గ ట్రీట్మెంట్ ఇస్తారు కాబట్టి తలనొప్పిని నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ ని సంప్రదించటం మంచిది.

బీజీటీ ప్రెజెంటేషన్‌లో గవాస్కర్‌ను పట్టించుకోని ఆస్ట్రేలియా..

# క్రికెట్ దిగ్గజం ఆసక్తికర వ్యాఖ్యలు

ట్రోఫీ ప్రెజెంటేషన్‌కు ఆహ్వానించకపోవడంపై దిగ్గజ క్రికెటర్ అసంతృప్తి
పిలిచి ఉంటే సంతోషించేవాడినంటూ విచారం
మైదానంలోనే ఉన్నా పట్టించుకోలేదంటూ గవాస్కర్ ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య హై-వోల్టేజ్ వాతావరణంలో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆదివారంతో ముగిసింది. ఆతిథ్య జట్టు ఆసీస్ 3-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ట్రోఫీని దక్కించుకోవడంతో ఆ జట్టు ఆటగాళ్లు కాస్త గట్టిగానే సెలబ్రేట్ చేసుకున్నారు. అయితే, ట్రోఫీ ప్రెజెంటేషన్ ఈవెంట్‌కు భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌ను పిలవలేదు. గవాస్కర్ మైదానంలోనే ఉన్నప్పటికీ ఆయనను క్రికెట్ ఆస్ట్రేలియా పట్టించుకోలేదు. గవాస్కర్ పేరు మీదుగానే ట్రోఫీకి పేరు పెట్టినప్పటికీ ఆయనను విస్మరించడంపై విరమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసీస్ మాజీ దిగ్గజం అలెన్ బోర్డర్ ఒక్కరే ఆస్ట్రేలియా ఆటగాళ్లకు ట్రోఫీని అందించారు. ప్రజెంటేషన్ ఈవెంట్‌కు తనను ఆహ్వానించకపోవడంపై సునీల్ గవాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను భారతీయుడిని కాబట్టి తనను పిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. “నేను మైదానంలోనే ఉన్నాను… నన్ను పిలవొచ్చు కదా. నా బెస్ట్ ఫ్రెండ్ అలెన్ బోర్డర్‌తో కలిసి ట్రోఫీని అందజేసి ఉంటే సంతోషించేవాడిని. ప్రజెంటేషన్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు నేను ఇష్టపడతాను” అని ఆయన వ్యాఖ్యానించారు. ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కావడంతో ప్రజెంటేషన్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు మరింత ఇష్టపడేవాడినంటూ విచారం వ్యక్తం చేశారు. ట్రోఫీ ప్రజెంటేషన్ విషయానికి వస్తే ఏ జట్టు గెలిచినా పర్వాలేదని, బాగా ఆడారు కాబట్టి ఆస్ట్రేలియా గెలిచిందని సునీల్ గవాస్కర్ వ్యాఖ్యానించారు.

ఈ మేరకు ‘కోడ్ స్పోర్ట్స్’తో ఆయన మాట్లాడారు. కాగా, భారత్, ఆస్ట్రేలియా మధ్య 1996-1997 నుంచి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదలైంది. టెస్ట్ ఫార్మాట్ క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక ట్రోఫీలో ఒకటిగా పేరుపొందింది. ప్రస్తుతం సీజన్‌లో మ్యాచ్‌లను వీక్షించేందుకు క్రికెట్ లవర్స్ స్టేడియాలకు పోటెత్తారు.

# రోహిత్ శర్మ రిటైర్ అవుతున్నాడా?... రిపోర్టర్ల ప్రశ్నకు కోచ్ గంభీర్ సమాధానం ఇదే!

- మీడియా మరింత సహేతుకంగా ఉండాలంటూ అసహనం వ్యక్తం చేసిన హెడ్ కోచ్
- రోహిత్ రిటైర్‌మెంట్ కథనాలను కొట్టిపారేసిన గౌతమ్ గంభీర్
- జట్టు ప్రయోజనం కోసం సిడ్నీ టెస్ట్‌లో ఆడకూడదని రోహిత్ నిర్ణయించుకున్నాడని వెల్లడి
- గొప్ప పరిపక్వత ప్రదర్శించాడంటూ గంభీర్ ప్రశంసలు




**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చివరిదైన సిడ్నీ టెస్టులో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆడకపోవడంతో టెస్ట్ ఫార్మాట్ క్రికెట్ నుంచి హిట్‌మ్యాన్ రిటైర్ కానున్నాడంటూ జోరుగా ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో రోహిత్ భవిష్యత్ ఏంటంటూ భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ప్రశ్నించగా ఆసక్తికరంగా స్పందించాడు. మీడియా ప్రతినిధులు అడిగిన ఈ ప్రశ్నకు గంభీర్ కాస్త అసహనంతో సమాధానం ఇచ్చాడు. “రోహిత్ శర్మ విషయంలో నేను మొదట చెప్పదలచుకున్న విషయం ఏంటంటే మీరు (మీడియా ప్రతినిధులు) మరింత సహేతుకంగా వ్యవహరించాలి” అని గంభీర్ మండిపడ్డాడు. సిడ్నీ టెస్ట్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకొని రోహిత్ గొప్ప పరిపక్వత కనబరిచాడని, కానీ కెప్టెన్ గురించి కొన్ని అర్ధంపర్ధంలేని వార్తలు రాశారని గంభీర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. చాలా కథనాలు రాశారని, చాలా విషయాలు చెప్పారని అన్నాడు. జట్టు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కెప్టెన్ తీసుకున్న నిర్ణయంపై చాలా చెడు ప్రచారం చేశారని విమర్శించాడు. వ్యక్తులకు సంబంధించిన వ్యవహారమనే విషయాన్ని మీడియా మరచిపోకూడదని, అంతకుమించి జట్టు, దేశం ముఖ్యమని గంభీర్ చెప్పాడు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే జట్టుకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుందని గంభీర్ వ్యాఖ్యానించాడు.

పేసర్ జస్ప్రీత్ బుమ్రా సిడ్నీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో అందుబాటులో ఉంటే బాగుండేదని గంభీర్ అభిప్రాయపడ్డాడు. అయితే, జట్టు ఒక్కరిపై ఆధారపడకూడదని పేర్కొన్నాడు. ఈ మేరకు సిడ్నీ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడారు.

# టీమిండియా కలలన్నీ కల్లలు.. అప్‌డేట్ అయిన డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్ ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలన్న టీమిండియా కలలన్నీ కల్లలయ్యాయి. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో చేజార్చుకోవడంతో తుది పోరుకు అర్హత సాధించే అవకాశాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. సిడ్నీ వేదికగా ఐదవ టెస్ట్ మ్యాచ్ ముగిసిన తర్వాత డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక అప్‌డేట్ అయింది. భారత్ 50 పీసీటీ పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా జట్టు ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా 63.73 పీసీటీ పాయింట్లతో నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించింది. దక్షిణాఫ్రికా ఇప్పటికే 66.67 పీసీటీ పాయింట్లతో ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్న విషయం తెలిసిందే. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయన్న విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో ప్రస్తుతం డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ మ్యాచ్‌లన్నీ ముగిసిపోయాయి. మిగతా జట్లకు కూడా ఫైనల్ చేరుకునే అవకాశాలు లేవు. దీంతో జూన్ 11 నుంచి 15 మధ్య ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా, సిడ్నీ టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల తేడాతో భారత్‌పై ఘనవిజయం సాధించింది. ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’, భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ‘ప్లేయర్ ఆఫ్ ది సిరీస్’ అవార్డులు దక్కాయి. సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించగా… ఆ తర్వాత జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో ఒకటి డ్రా అవగా, మిగతా మ్యాచ్‌లు అన్నింటిలోనూ భారత్ పరాజయం పాలైంది. దాదాపు 10 సంవత్సరాల తర్వాత టీమిండియా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది.



డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు

# యంగ్ హీరోకి పోటీగా మెగాస్టార్ !




మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఎన్నో చిత్రాల్లో తేజ సజ్జా చిరంజీవి చైల్డ్ హుడ్ పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తేజ యంగ్ హీరోగా మారి సినిమాలే చేస్తున్నాడు. ‘హనుమాన్’ విజయంతో పాన్ ఇండియా మార్కెట్ లోకి ఎంటర్ అయ్యాడు. ప్రస్తుతం హీరోగా మంచి అవకాశాలు వస్తున్నాయి. ‘మిరాయ్’ అనే సినిమా సోషియా ఫాంటసీ చిత్రంలో నటిస్తున్నాడు. తొలి సినిమా ‘హనుమాన్’ కూడా సోషియా ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో రిలీజ్ అవ్వ డంతో పెద్ద విజయం సాధించింది.

దీంతో ‘మిరాయ్’ లో వార్ బ్యాక్ డ్రాప్ ని టచ్ చేస్తూ అదే అంశాన్ని తీసుకున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో ఆ సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయింది. అయితే ఇప్పుడిదే హీరోతో మెగాస్టార్ చిరంజీవి పోటీకి దిగుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో ‘బింబిసార’ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇది సోషియా ఫాంటసీ చిత్రం. ‘జగదీక వీరుడు అతిలోక సుందరి’, ‘అంజి’ తర్వాత చిరంజీవి నటిస్తోన్న సోషియా ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ ఇది. చాలా గ్యాప్ తర్వాత సోషియా ఫాంటసీని చిరు టచ్ చేయడంతో? యంగ్ హీరో తేజకి పోటీగా దిగుతున్నట్లే కనిపి స్తుంది. ఎందుకంటే చిరు కంటే ముందే ‘హనుమాన్’ తో తేజ ఆ జానర్ లో సినిమా చేసాడు. ‘మిరాయ్’ కూడా అదే జానర్లో రూపొందుతుంది. పైగా చిరంజీవి చిన్నప్పటి పాత్రలు పోషించిన తేజ తో చిరు పోటీ అన్నది అభిమానులకు క్రేజీగా ఉంది. మరి ఈ రెండు సినిమాలు ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచుతాయో చూడాలి. ఈ రెండు సినిమాలు ఇదే ఏడాది రిలీజ్ కానున్నాయి. ‘విశ్వంభర’ సమ్మర్ లో రిలీజ్ అవుతుందని సమాచారం. ‘మిరాయ్’ అప్ డేట్స్ మాత్రం రావడం లేదు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈసినిమా కోసం విదేశీ నటులు, సాంకేతిక నిపుణులు కూడా పనిచేస్తున్నారు.



నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com